# నిజం చెప్పుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

Voice of Truth

సూర్యాపేట | శుక్రవారం | 11-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 42 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### జగన్ పై దాడి చేయాలనుకున్నారు

ఏపీలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేత జగన్ అని వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అన్నారు. ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం అత్యంత ప్రమాదం పొంచి ఉన్న వ్యక్తి కూడా ఆయనేనని చెప్పారు. జగన్ ఎక్కడికి వెళ్లినా వేలాది మంది జనం వస్తున్నారని... ఆయనకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. జగన్ కు మూడంచల భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## భారత్‌కు చేరుకున్న ముంబై ఉగ్రదాడి కేసు నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా

- అమెరికా నుంచి అతనిని తీసుకొచ్చిన ప్రత్యేక విమానం
- ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం
- తీహార్ జైలుకు తరలించేందుకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సిద్ధం చేసిన అధికారులు



న్యూఢిల్లీ,ఏప్రిల్10,(నిజం చెపుతాం) 2008 ముంబై ఉగ్రవాద దాడి కేసులో ప్రధాన నిందితుడైన తహవ్వుర్ హుస్సేన్ రాణా భారత్‌కు చేరుకున్నాడు. అతడిని అమెరికా నుండి తీసుకువచ్చిన ప్రత్యేక విమానం గురువారం మధ్యాహ్నం ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. అక్కడి నుండి అతడిని అధికారులు ప్రత్యేక భద్రత నడుమ తీహార్ జైలుకు తరలించనున్నారు.రాణాను తరలించేందుకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సిద్ధం చేశారు. తహవ్వుర్ రాణా రాక నేపథ్యంలో ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.పాకిస్థాన్‌లో జన్మించిన తహవ్వుర్ హుస్సేన్ రాణా కెనడా పౌరసత్వం కలిగి ఉన్నాడు. తనను భారత్‌కు అప్పగించవద్దంటూ అతను పలుమార్లు అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ నిరాశే ఎదురైంది. రాణా పిటిషన్‌ను కోర్టు కొట్టివేయడంతో, అతడిని తీసుకు వచ్చేందుకు భారత్ నుండి ప్రత్యేక బృందం అమెరికాకు వెళ్లింది. భారత బృందానికి రాణాను అప్పగించిన అనంతరం, అతను తమ కస్టడీలో లేడని అమెరికా ఫెడరల్ ప్రిజన్స్ బ్యూరో స్పష్టం చేసింది.

# పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ ముఖ్యమైంది

- రూ. 2కే బియ్యం అంటే ఎన్టీఆర్, రైతు బాంధవుడు అంటే వైఎస్సార్ గుర్తుకు వస్తారన్న సీఎం
- అలాగే యంగ్ ఇండియా తన బ్రాండ్ అన్న రేవంత్ రెడ్డి
- పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ ముఖ్యమైందన్న రేవంత్ రెడ్డి
- పోలీసు శాఖపై నాకు స్పష్టమైన అవగాహన ఉంది



హైదరాబాద్,ఏప్రిల్10,(నిజం చెపుతాం) ఐటీ కంపెనీలు, హైటెక్ సిటీని చూసినప్పుడు నారా చంద్రబాబునాయుడు గుర్తుకు వస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొట్టమొదటిసారి రూ. 2కే ఎన్టీఆర్ బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని, దానిని తీసుకున్న ప్రతి పేదవాడు ఆయనను గుర్తు చేసుకుంటారని అన్నారు. జలయజ్ఞం, రైతుబాంధవుడుగా వైఎస్సార్ ప్రజల మదిలో నిలిచిపోతారని అన్నారు. తన బ్రాండ్ యంగ్ ఇండియా అని ఆయన స్పష్టం చేశారు.విశ్లేషకులు, విమర్శకులు, ప్రజలకు తాను ఒక్కటే చెప్పదలుచుకున్నానని, యంగ్ ఇండియానే తన బ్రాండ్ అని ఆయన అన్నారు. ఎలాంటి బ్రాండ్ లేకుండా, గుర్తింపు లేని ముఖ్యమంత్రిగా ఉంటారా అని కొందరు తనను ప్రశ్నిస్తున్నారని, దానికి సమాధానంగా యంగ్ ఇండియా తన బ్రాండ్ అని చెబుతున్నానని అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. పోలీసు శాఖపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఆటంకాలు ఉండవని హామీ ఇచ్చారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూలుకు రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

## తెలంగాణలో చల్లబడిన వాతావరణం.. పలుచోట్ల వర్షం



- మియాపూర్, గచ్చిబౌలి, మేడ్చల్ తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయం
- క్యుములోనింబస్ ప్రభావంతో వర్షాలు పడుతున్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడి
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడి
- హైదరాబాద్ నగరంలో రానున్న 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది

హైదరాబాద్,ఏప్రిల్10,(నిజం చెపుతాం) హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం చల్లబడింది. అనేక ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్ నగరంలో ఉదయం నుంచే వాతావరణం చల్లబడింది. మధ్యాహ్నం చిరుజల్లు కురిసింది. మియాపూర్, గచ్చిబౌలి, మేడ్చల్, గాగిల్లాపూర్, ఎస్సార్ నగర్, పంజాగుట్ట, జుబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈరోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో రానున్న 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని తెలిపింది.గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట, వరంగల్,

## గ్రామాల్లో పుట్టినవారికి ఇది సర్వసాధారణం..




- తాను శరద్ పూర్ణిమ రోజున పుట్టానన్న అమిత్ షా
- తనను చిన్నప్పుడు పూనమ్ అని పిలిచేవారని వెల్లడి
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా
- కాంగ్రెస్ పార్టీలో ప్రధాని ఎంపిక విభిన్నంగా ఉంటుంది

న్యూఢిల్లీ,ఏప్రిల్10,(నిజం చెపుతాం) మనలో చాలా మందికి చిన్నప్పుడు ముద్దుపేర్లు ఉండే ఉంటాయ్. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కూడా చిన్నప్పుడు ముద్దుపేరుతో పిలిచేవారట. ఈ విషయాన్ని ఆయనే వెల్లడించారు. ఓ జాతీయ మీడియా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... చిన్నప్పుడు తనను 'పూనమ్' అని పిలిచే వారని చెప్పారు. ఐదేళ్లు నిండిన తర్వాత తనకు పేరు పెట్టాలనుకున్నారని... తాను శరద్ పూర్ణిమ రోజున పుట్టానని... అందుకే తనను పూనమ్ అని పిలిచేవారని వెల్లడించారు. గ్రామాల్లో పుట్టిన వారికి ఇది సర్వసాధారణ విషయమేనని చెప్పారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీపై ఆయన విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రధాని ఎంపిక విభిన్నంగా ఉంటుందని... బీజేపీలో అయితే మోదీ అత్యున్నత నాయకుడు కాబట్టి ప్రధాని అయ్యారని అన్నారు. ప్రస్తుత వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజంలోని కొందరికి మాత్రమే ఇష్టం లేదని చెప్పారు. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

## తెలంగాణకు భూకంప హెచ్చరిక...

- తెలంగాణకు భూకంప హెచ్చరిక
- తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం



హైదరాబాద్, ఏప్రిల్ 10: తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది.

## కంచ గచ్చిబౌలి భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, చెట్లు ఉన్నాయి

- చెట్లను కొట్టివేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలన్న హరీశ్ రావు
- ఒక్కో చెట్టుకు రూ. 400 డిపాజిట్ చేశాకే కొట్టాలన్న హరీశ్ రావు
- జీహెచ్ఎంసీ 2011లో లక్ష చెట్లను నాటిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే

కంచ గచ్చిబౌలిలోని భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, వృక్షాలు ఉన్నాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు పర్యావరణ, అటవీ శాఖలు కేంద్ర సాధికారిక కమిటీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)ను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ఈ నేపథ్యంలో కమిటీతో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. ఈ భూముల వ్యవహారానికి సంబంధించిన డాక్యుమెంట్లు, విజువల్స్‌తో కూడిన నివేదికను బీఆర్ఎస్ బృందం కమిటీకి అందజేసింది.అనంతరం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ, వాల్టా చట్టం ప్రకారం చెట్లు కొట్టివేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అటవీ శాఖ అనుమతులు ఇచ్చిన తర్వాతే చెట్లను తొలగించాల్సి ఉంటుందని తెలిపారు.

## కేంద్ర కమిటీకి తెలంగాణ ప్రభుత్వం నివేదిక..

- భూములను పరిశీలించేందుకు హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర సాధికారిక కమిటీ
- పరిశీలన జరిపి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయనున్న కేంద్ర కమిటీ
- కేంద్ర సాధికారిక కమిటీతో సమావేశమైన తెలంగాణ అధికారులు



కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర కమిటీకి తెలంగాణ ప్రభుత్వం నివేదిక సమర్పించింది. 400 ఎకరాల భూముల వ్యవహారానికి సంబంధించి పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులు నివేదికను అందజేశారు.కంచ గచ్చిబౌలిలోని భూములను పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. ఈ కమిటీ కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయనుంది.

# గోకారంలో గావ్ చెలో కార్యక్రమం

వలిగొండ ఏప్రిల్ 10 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గురువారం మండలంలోని గోకారం గ్రామంలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గావ్ చెలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ హాజరై గ్రామంలో ర్యాలీగా బయల్దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల సందర్శన, బ్యాంకు అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తొందరగా సాంక్షన్ చేయాలని చెప్పారు. ఆ తరువాత గ్రామంలోని కార్యకర్తలతో బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి పార్టీ యొక్క కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ యొక్క పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ సంఖ్యలో స్థానాలు గెలవాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుని ఆదేశానుసారం అందరం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, కార్యక్రమం కన్వీనర్, కో



కన్వీనర్లు దంతూరి సత్తయ్య, కందుల తానేష్, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నరసింహ, మండల నాయకులు లోడే లింగస్వామి, మారోజు అనిల్, వెంకటేశం, నాగరాజు, రామచంద్రం, రాధా మల్లేష్, బైరు మల్లేష్, పబ్బు రమేష్, శ్రీశైలం, కృష్ణ, స్వామి, వెంకటేశం, శ్రీనివాస్, నరేష్ తదితర మహిళా కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గాయపడ్డ కార్మికునికి ఆర్థిక సాయం అందజేసిన తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్10,(నిజం చెపుతాం):రెక్కాడితే గాని డొక్కాడనీ పరిస్థితిలో ఉంటూ బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నా షేక్ హుస్సేన్ బండలు కొట్టే సమయంలో ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డాడు.ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్,రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ కరీం,వారిని పరామర్శించారు.అనంతరం ప్రమాదం జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు తుర్క కాశ కార్మిక సంఘం అండగా ఉంటుంది అని భరోసా కల్పిస్తూ గాయపడ్డ షేక్ హుస్సేన్ కి తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,రాష్ట్ర కమిటీ నాయకులు కరీం ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మిక సంఘం కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని కార్మికులు బండలు కొట్టే సమయంలో ప్రమాదానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గాయపడిన హుస్సేన్ కి మెరుగైన చికిత్స అందజేసి వారిని ఆదుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.





# ప్రజల పై పెనుభారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

మోటకొండూరు: ఏప్రిల్ 10(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ,సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం పాల్గొని సంయుక్తంగా మట్లాడుతూ...అంతర్జాతీయగా గ్యాస్ చమర ధరలు తగ్గుతుంటే భారతదేశంలో పెరగడం విడ్డూరంగా ఉందినీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు తగ్గించి ఒకేసారి పెంచడంతో పేద ప్రజలకు భరించలేని భారం మోపింది,వెంటనే కేంద్ర ప్రభుత్వం చమరల ధరలను తగ్గించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడానికి నిర్మిస్తూ...మోటకొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర తగ్గించాలని నిరసన కార్యక్రమం చేస్తూ..నిత్యవసర ధరలు పెరగడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ప్రభుత్వం హిందువుల పేరుతో పబ్బం గడుపుకోవడమే తప్ప దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయపట్టారు,పేదలకు తిండి,విద్య,ఆరోగ్యం దూరం చేయడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని దక్షిణ భారతదేశంలో వ్యాపారస్తులు లక్ష కోట్లు కట్టబెట్టడం కోసం పనిచేస్తుందని



ప్రశ్నించారు.పెంచిన గ్యాస్ చమరల ధరలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, ఆలేటి బాలరాజు,బీరకాయల మల్లేష్,సూదగాని వెంకన్న,పల్లె శీను బోలగాని అశోక్,జీవికలపల్లి పాండు,సిద్దుల కుమార స్వామి,జీవికలపల్లి గణేష్,బీరకాయల నరసింహ,బీరకాయల పోశయ్య,కట్ల శీను,నరసింహ చారి,గిరబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్,డిజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

**- పేదలపై పన్నులు-సంపన్నులకు రాయితీలు**

**- గుజ్జరి శ్రవణ్ కుమార్ నేత యువజన కాంగ్రెస్ నారాయణపురం మండలం ఉపాధ్యక్షులు**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్10,(నిజం చెపుతాం):కేంద్రంలో బిజెపి మోదీ,సర్కార్ వంట గ్యాస్ ధర 50 రూపాయలు,డీజిల్ ,పెట్రోల్ 2 రెండు రూపాయలు పెంచి ప్రజలపై భారం వేయడాన్ని నిరసిస్తూ,తగ్గించాలని డిమాండ్ చేశారు గుజ్జరి శ్రవణ్ కుమార్ నేత యువజన కాంగ్రెస్ నారాయణపురం మండలం ఉపాధ్యక్షులు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపెంచిన ధరలు వెంటనే తగ్గించాలని దీనివల్ల పేద ప్రజలకు భారం పెరుగుతుందని ఆయన తెలియజేశారు.అంతర్జాతీయంగా డీజిల్,గ్యాస్,ధరలు తగ్గిన దేశంలో ధరలు పెంచి ప్రజలపై భారం వేయడం దుర్మార్గమైన చర్యని ఆరోపణ చేశారు.ఈ చర్య వల్ల అన్ని నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్నాయని అన్నారు.నిరుద్యోగం



ఆకలి,దారిద్రం,ద్రవయోల్బణం లాంటి సమస్యలను అదుపు చేయకుండా వ్యవహరిస్తున్నారని,ఇప్పటికే పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమయంలో ఈ పెంపు మరింత భారమని విమర్శించారు.

# ఏప్రిల్ 11న జరగవలసిన డిగ్రీ పరీక్షలు బహిష్కరణ

**- ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 10(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి పిలుపు మేరకు గత నాలుగు సంవత్సరములుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం వలన 2వ తారీకు నుండి 9వ తారీకు వరకు జరగవలసిన డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించిన విషయం తెలిసినదే. అయినప్పటికీ నేటి వరకు కూడా ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు వైస్ ఛాన్సలర్ కు వినతి పత్రం ఇచ్చినారు. తీయరి పరీక్షలను ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చేవరకు నడపలేము అని భవనాల అద్దె చెల్లించే పరిస్థితి లేదని భవన యజమానులు కళాశాలలకు అద్దె చెల్లించలేదని తాళాలు



వేసుకుంటున్నారు. ఇప్పుడున్న ఈ సంక్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ వచ్చేవరకు కళాశాలలో నడపలేమని అన్నారు. ఈ నెల 11వ తేదీన జరగవలసిన డిగ్రీ థియరీ పరీక్షలు బహిష్కరిస్తున్నామని మహాత్మా గాంధీ యూనివర్సిటి పరిధిలో జరగవలసిన 1వ,3వ,5వ సప్లమెంటరీ పరీక్షలు మరియు 2వ,4వ,6వ రెగ్యులర్ పరీక్షలను మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు.

# రైతులు ధాన్యమును 17 శాతం వచ్చేవరకు ఆరబెట్టాలి: వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ





మునుగోడు ఏప్రిల్ 10 (నిజం న్యూస్): మునుగోడు మండల వ్యవశాయ అధికారి ఎస్. పద్మజ కొరటికల్ గ్రామము లో ధాన్యం కొనుగోలు కేంద్రమును పరిశీలన చేశారు. రైతులు ధాన్యం ను 17% తేమ వచ్చే వరకు ఆరబెట్టాలి అని చెప్పడం జరిగింది. తాలు లేకుండా చూడాలి అని చెప్పడం జరిగింది. పత్తి రైతులకు విజ్ఞప్తి:- ఈ వానాకాలం 2025 కి పత్తి విత్తనాలు కొనేముందు తెలుసుకోవాల్సిన విషయాలుబోల్ గార్డ్ %××% ప్యాకెట్ , 901/- రూపాయలు మాత్రమే.మీరు కొనే విత్తనాలకి సంబంధించి బిల్ ( రశీదు )తీసుకోవాలి, మీ గ్రామం లో కానీ, మీ మండలం లో కానీ, మీ జిల్లా లో కానీ అధీకృత ( లైసెన్స్) విత్తన డీలర్ దగ్గర మాత్రమే తీసుకోవాలి. పత్తి పంట యొక్కపత్తి దిగుబడి వచ్చేవరకు పంటకాలం అయిపోయే వరకు బిల్ ( రశీదు ) రైతు దగ్గర నే భద్రపరుచుకోవాలి.తీసుకున్న బిల్ ( రశీదు) మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, రేటు ఉండాలి. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలి. ప్రతి విత్తన ప్యాకెట్ మీద %+జూాజ% నెంబర్ ఉందా లేదా చూసుకోవలెను .గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీ మండల వ్యవసాయ అధికారి కి చెప్పండి . పక్క జిల్లా నుండి పక్క రాష్ట్రాల నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు అమ్మినచో వ్యవసాయ విస్తరణ అధికారుల ను, మండల వ్యవసాయ అధికారిని ఫోన్ లో సంప్రదించండి .బి దయచేసి తొందరపడి అధీకృత ( లైసెన్స్) డీలర్ దగ్గర కాకుండా ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదు...

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 10(నిజం చెపుతాం)కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.గురువారం భూదాన్ పోచంపల్లి సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్తున్నా ఇంకా రేషన్ కార్డులు లేని వాళ్ళు వేలాది మంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నారని మరి వారందరికీ ఎందుకు సన్న బియ్యం అందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు కొందరికి అందడం కొందరికి అందకపోవడం చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంకా పెన్షన్లు రాని వారికి కూడా అన్ని రకాల పెన్షన్లు




ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా రుణమాఫీ రైతు భరోసా కోసం రైతాంగం ఎదురు చూస్తున్నారని వారందరికీ ఎప్పుడు రుణమాఫీ రైతు భరోసా కింద డబ్బులు అందిస్తారో తెలియజేయాలని అన్నారు. పోచంపల్లి ప్రాంతం మూసీ జల కాలుష్యంతో అనేక రకాలైన జబ్బులు, బాధలు,కష్టాలు ఈ ప్రాంత ప్రజలు,రైతులు, కూలీలు ఎదుర్కొంటున్నారని వెంటనే జలకాలుష్యాన్ని అరికట్టడానికి ఎస్.టి.పి ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని సూచించారు. ఈ ప్రాంతంలో ప్రధాన పంట వరి,వరి ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇస్తానని చెప్పి సన్న రకానికి ఇస్తానని చెప్పడం విరమించుకొని దొడ్డు రకానికి కూడా బోనసివ్వాలని కోరారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి,మంచాల మధు, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి,మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి,పత్తి బిక్షపతి, సామ జంగారెడ్డి,కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ అంగన్వాడి- 2 లో పోషణ పక్వాడ కార్యక్రమం

వలిగొండ ఏప్రిల్ 10 (నిజం చెపుతాం)గర్భిణిలకు మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ గోద ధనమ్మ అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-2లో అంగన్వాడీ టీచర్ గునుగుంట్ల బాల విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్త్రీ తాను గర్భిణీ అని తెలిసినప్పటి నుంచి పుట్టిన బిడ్డ రెండేళ్ల వయస్సు వచ్చే సమయాన్ని మొదటి 1000 రోజులు అంటారన్నారు. ఈ సమయంలో గర్భిణిలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషణ పంచ సూత్రాలు హ్యాండ్ వాష్, శానిటేషన్, డయేరియా, రక్తహీనత వెయ్యి రోజులు యోగ యొక్క ప్రాముఖ్యత కౌమారదశ, ఆయుష్




పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన జీవితం, రక్తహీనత పెరుగుదల, పర్యవేక్షణ పరిసరాల పరిశుభ్రత, తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే రాగులు, సజ్జలు, సాధులు, కొర్రలు, జొన్నలు, కరివేపాకు, చిరుధాన్యాల పైన అవగాహన కల్పించారు. రోజు ఆహారంలో వీటిని తీసుకోవాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా షహీన్, తల్లులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎ.ఎజాస్




ఆలేరు ఏప్రిల్ 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఒకటవ వార్డు మరియు రెండవ వార్డ్ లో ఏఐసీసీ,టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ పరిరక్షణకై మరియు బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకై డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పార్లమెంటులో కించపరుస్తూ మాట్లాడిన అమిత్ షాకు వ్యతిరేకంగా జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జంగారెడ్డి,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ ఎజాజ్,మండల పార్టీ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్ రాజు,ఆలేరు ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి,ద్వారపు శంకర్,చిలుక కిష్టయ్య,దూసరి మురళి,జూకంటి సంపత్,కాసుల భాన్కర్,ఎండి.రఫీ.కే.మహేష్,యాదగిరి,అంగడి ఆంజనేయులు,ఎండి.యాకుబ్,ఎలుగల నరేందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# విమల రణదీవేను ఆదర్శంగా తీసుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 (నిజం చెపుతాం)కార్మిక కార్మిక ఉద్యమ నేత విమల రణదీవే గారిని కార్మిక వర్గం ఆదర్శంగా తీసుకొని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు.ఈ సిఐటియు ఆధ్వర్యంలో విమల రణదీవే 84వ జయంతి సందర్భంగా భువనగిరిలోని జగదేపూర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ... విమల రణదీవే గారు మధ్య తరగతి కుటుంబంలో జన్మించి కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసినదని అన్ని రంగాల్లో పనిచేస్తున్న మహిళ కార్మికులకు ఉద్యోగులకు చట్టాలు కావాలని మహిళా ఉద్యోగ కార్మికుల ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించిందని కానీ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని మహిళా కార్మికులపై అనేక రకాలైన వేధింపులు దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని విమల రణదీవే గారి ఆదర్శంగా



తీసుకొని నేటి కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు ఊదరి రామచందర్, ఐలేషు ధర్మయ్య,ఎల్లయ్య,లక్ష్మీ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రార్మబించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు ఏప్రిల్ 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో పీ.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు పట్టణంలో ఎఫ్.పీ.ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం నాడు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,పీ.ఏ.సి.ఎస్ చైర్మన్ మొగులగని మల్లేష్ గౌడ్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మూడు నెలలుగా జీతాలు లేక ఫీల్డ్ అసిస్టెంట్ల అవస్థలు

**- కుటుంబాలు గడవడం లేదని ఆందోళన**
**- ప్రభుత్వం జీతాలు విడుదల చేసి ఆదుకోవాలి**
**-ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు గుజ్జుక శ్రీనివాస్**

యాదగిరిగుట్ట, ఏప్రిల్10(నిజంచెపుతాం) జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని,యాదగిరిగుట్ట మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు గుజ్జుక శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. అధికారుల ఆదేశాను ప్రకారం ప్రభుత్వం ఏ టార్గెట్ ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లుగా తాము సమర్థవంతంగా పనిచేస్తున్నామని, కానీ మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు ఇయ్యక పోవడంతో, కుటుంబం గడవడం కష్టంగా ఉందని. ఈఎంఐలు చెల్లించలేక పెనాల్టీలు పడుతున్నాయని, పెట్రోలుకు డబ్బులు లేక ఫీల్డ్ విజిట్ కి కాలినడకనే వెళ్తున్నామని అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలు విడుదల చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

ఆలేరు ఏప్రిల్ 10 (నిజం చెపుతాం) పీ.డి.ఎస్.యు విద్యార్థి ఉద్యమ నేత ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ దోపిడీ మెకాలే విద్యా విధానాన్ని రూపుమాపడం కోసం శాస్త్రీయ విద్యాసాధన కోసం తన ప్రాణాలను అర్పించిన విద్యార్థి ఉద్యమ నేత కామ్రేడ్ జార్జిరెడ్డి అమృతం పొంది 52 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా జిల్లాలో విద్యార్థులు కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సభలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.కామ్రేడ్ జార్జిరెడ్డి ఇవ్ టీజింగ్ ర్యాగింగ్ కు వ్యతిరేకంగా విద్యా కషాయీకరణకు వ్యతిరేకంగా యూనివర్సిటీలో విద్యార్థుల హక్కుల కోసం పోరాడిన విద్యార్థి ఉద్యమ నేత




సంస్కరణ సభలు విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాచకొండ ఉదయ్,మామిడాల మధు,మామిడాల మహేష్,ఎలగందుల సిద్దులు,గడ్డం క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతుండగా మహిళను మారుతి బ్రీజా కారు ఢీకొని అక్కడికక్కడే మృతి మహిళా





**- ఆ మహిళా కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ...గ్రామస్తులు బంధువులు ధర్నా...**
**- దాదాపు మూడు గంటలసేపు కొనసాగిన ధర్నా... భారీగా ట్రాఫిక్ జామైంది**

మోటకొండూరు: ఏప్రిల్ 10(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని కొండపురం గ్రామంలో గ్రామస్తులు రాయగిరి మోత్కూర్ రోడ్ పై ధర్నా నిర్వహించారు. బుధవారం రాత్రి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో కొండాపురం గ్రామానికి చెందిన గుడ్డేడి నరసమ్మ (60) మహిళ రోడ్డు దాటుతుండగా మారుతి బ్రీజా కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది..ఆ మహిళకు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు బంధువులు రాయాగిరి మోత్కూర్ రహదారిలో కొండాపురం గ్రామ వద్ద రహదారి బయటయించి దాదాపు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో భారీగా ట్రాఫిక్ జామైంది ఘటన స్థలానికి చేరుకున్న భారీ పోలీసు బృందం ధర్నాని చెల్లాచెదురు చేసే ప్రయత్నం చేయగా గ్రామస్తుల నుండి వ్యతిరేకత రావడంతో ధర్నా రెండు గంటల పాటు పోలీసుల సమక్షంలో అలానే కొనసాగింది, చివరికి యాదాద్రి భువనగిరి ఏసిపి రమేష్ రంగంలోకి దిగడంతో పోలీసు వారు అప్రమతమయ్యారు. గ్రామస్తులతో స్థానికులతో మాట్లాడి ధర్నాలు విరమించేలా సామరస్యంగా ప్రయత్నం చేశారు.దాదాపు మూడు గంటల తర్వాత తర్వాత ధర్నా గ్రామస్తులు విరమింప చేశారు. ఈ ధర్నాలు కాసేపు పోలీసులకు గ్రామస్తులకు మధ్య వాగ్వాదం నెలకొంది,స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ గ్రామస్తులతో బంధువులతో సామరసంగా మాట్లాడి ఉద్రిక్త వాతావరణాన్ని చల్లబరిచారు.

# అమ్మనబోలు గ్రామంలో బాపు జై భీమ్,జై సంవిదన్ కార్యక్రమం

మోటకొండూరు: ఏప్రిల్ 10(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీల బాలక్రిష్ణ, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్,జై సంవిదన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి మాట్లాడుతూ...భారత రాజ్యాంగం పై జరుగుతున్న వివక్షతను ఖండిస్తూ భారత రాజ్యాంగ%శీ% విలువలను భావితరాలకు తెలియజేయాలని రాజ్యాంగ విశిష్టతను కపడలిని ఏ ఐ సీ సీ పిలుపు మేరకు ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం మోహన్



రెడ్డి,భూమండ్ల శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అమ్మనబోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో నాటిన చెట్లకు రక్షణ లేకుండా పోయిందిచెక్

**- డ్యామ్ ఆక్రమించిన వ్యక్తిపై**
**- చట్టరిత్త చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కి వినతిపత్రం అందజేత**

మునుగోడు ఏప్రిల్ 10 (నిజం న్యూస్)మునుగోడు మండల పరిధిలోని ఉకొండి గ్రామ శివారులో రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లను బోయపల్లి శంకరయ్య జెసిబి సహాయంతో చెట్లను, తొలగించడంతోపాటు, చెక్ డ్యామ్ అక్రమంగా ఆక్రమించాడని అదే గ్రామానికి చెందిన బోయపల్లి స్వామి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో హరితహారం లో భాగంగా లక్షల లక్షల వెచ్చించి రోడ్డుకురువైపులా నాటిన చెట్లను తొలగించడం , చెక్ డ్యామ్ ఆక్రమించి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు...



# "పోషణ పక్షం" విజయవంతం చేయాలి...

**- ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి.**
**- పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిలాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయ%శీ% తోఅంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్ మరియు జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతి పాదిత నేపద్యాలు(మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఉభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి) పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారుజిల్లా వ్యాప్తం గా ఉన్నహొ4 ఐ సి డిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 640 అంగన్వాడి కేంద్రంలలో ఆరు సంవత్సరంల లోపు చిన్నారులలో, గర్భిణులు,



బాలింతలలోపోశాకాహరలోపంతో భాధ పడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకోనేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డి పి ఆర్ ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్, పోషణ్ అభియాన్ కో ఆర్డి నేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో లబ్దిదారుని ఇంట్లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భోజనం





మోటకొండూరు: ఏప్రిల్ 10(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య నిరు పేద లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలసి సహపంక్తి భోజనం చేసారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం చాలా బాగున్నాయని మహిళలు,ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ...రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. కడియం కావ్యక్క జన్మదిన వేడుకలు



వేలేరు ఏప్రిల్ 10(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా గురువారం రోజున కడియం కావ్యక్క జన్మదిన వేడుకల సందర్భంగా సద్దాం హుస్సేన్ కావ్యక్కాను కలిసి బోకె అందచేసి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు సేవా చేయాలనే సంకల్పం తో కడియం ఫౌండేషన్ ను స్థాపించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో వారు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతున్న కావ్యక్క ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని మనసారా ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో వేలేరు మండల యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, వల్లెపు రెడ్డి రమణ రెడ్డి,తోట నాగరాజు, పెసరు రమేష్,చాడ నర్సింహా రెడ్డి, సద్దాం హుస్సేన్, మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు జెట్టి అరవింద్, మైనార్టీ నాయకులు ఆరిఫ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సలీం మాలిక్, అమర్సింగ్, పెద్ది శ్రీనివాస్, కరుణాకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ (ఇంగ్లీష్ బోధన కార్యక్రమం) ముగిసిందనున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంబ్రమాశ్చర్యానికి గురైపిల్లలను,ఉపాధ్యాయులను మరియు దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు.తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు.మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈ సి ఐ ఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టినఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ మరియు వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది.ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం మరియు యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు.గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు.ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున ఈ రోజు కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేంద్రం మొండిచేయి..

**- విభజన హామీల అమలు సమావేశంలో వెల్లడి.**
**- తక్షణం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి**
**సిపిఎం రాష్ట్ర నాయకులు జి నాగయ్య డిమాండ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్10, (నిజం న్యూస్).కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీనీ ఏర్పాటు విషయంలో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపుతోందని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ వెంటనే ఏర్పాటు చేయాలని,మోడీ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య వెల్లడించారు. గురువారం సిపిఎం కార్యాలయంలో ఏం, పాపారావు అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం హెూం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విభజన హామీల పరిష్కారానికి రాష్ట్ర అధికారులతో భేటీ సందర్భంగా అనేక అంశాలను చర్చించింది, కానీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీనీ మాత్రం వదిలేసిందని ఆయన విమర్శించారు.ఉద్దేశపూర్వకంగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ సంస్థలకు దారా దత్త %శీ% చేయడం కోసం కుట్రలు పన్నుతోందని ఆయన తెలిపారు. జిల్లాలోని యువతకు ఉపాధి లభించే ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని దీనికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుందని ఆయనే వెల్లడించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వంగా ఉందని ఇటీవల కాలంలో గ్యాస్ సిలిండర్ ధరను పెంచి ప్రజలపై భారం వేసిందని అలాగే అంతర్జాతీయ విపనిలు క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే భారతదేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచేస్తుందని ఆయన విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వలన పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగితాయని ఆయన తెలిపారు. పేదలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మోడీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ సిలిండర్ ధరలను తక్షణం తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో పేదలను మరింత పేదలుగా తయారు చేస్తూ ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తుందని తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు పోరాటాలకు సన్నద్ధమవుతున్నారని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను




అమలు చేయడంలో విఫలం అయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరుగారెంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ తెలిపి దానిని లేకుండా చేస్తుందని ఇది తగదని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సిపిఎం జిల్లా నాయకులు గుణగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, మంద రాజన్న, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం ,దుడ్డేల రామ్మూర్తి, సత్యావతి, గాడిపల్లి ప్రమీల, గుణగంటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

**- కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలి ,**
**- సిఐటియు చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 10(నిజం న్యూస్)చెన్నారావుపేట మండలం లో స్థానిక ఎంపీడీవో కు గ్రామపంచాయతీ సిబ్బంది పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) చెన్నారావుపేట మండలం కన్వీనర్ జన్ను రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి, వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి అన్నారు పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి అన్నారు, జీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలి, పాత కేటగిరీలన్నిటిని కొనసాగించాలి, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలి, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలి, అన్నారు పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, అన్నారు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలి, వేతనాలు చెల్లించాలి పంచాయతీల అవసరాల ప్రతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలి, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలి అన్నారు, అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి అని అన్నారు, మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు పదివేలు కాకుండా 20000 ఇవ్వాలి అని అన్నారు, పంచాయతీ సి



సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిపి మండల అధ్యక్షుడు దూడయ్య ,రాజు, రాజేందర్ మల్లయ్య,వీరేశం, రమేష్ సురేష్ ,రాజు ,శ్రీను ,లింగయ్య వెంకటరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

# యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి...

**- మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.**
**- ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్.**

ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారుములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకుఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డ్రగ్స్. పోక్స్ చట్టం.సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు నిర్వహించారు.ముందుగా డ్రగ్స్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక అధ్యక్షతన విద్యార్దులకు అవగాహన సదస్సు లో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు.

ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది, అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.

ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. సిఐ




అనుముల శ్రీనివాస్ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణుక. డాక్టర్ సుమలత. లు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ స్వామి వివేకనంద లాంటి మహాత్ములను. ఆదర్శనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలుడ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీ

**ఆరోగ్య నష్టం...**

మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.

**సామాజిక నష్టం...**

డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ



సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది

ఆర్థిక నష్ట%శీ

%డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది.

చట్టపరమైన నష్టం

డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.

ఆత్మహత్య వాంఛ

ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు.

డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు

ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్. డాక్టర్ సుమలత.డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య.పోలీస్ సిబ్బంది విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# డా" బి ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ..

**- 12వ తేదీన ప్రారభించనున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

మహదేవపూర్ (భూపాలపల్లి) ఏప్రిల్ 10, (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో, బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన డా" బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, శనివారం రోజు 12వ తేదీన ఉంటుందని మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విగ్రహావిష్కరణ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా జరుగుతుందని, ముఖ్య అతిథిలుగా మాజీ జెడ్పి చైర్మెన్లు పుట్ట మధూకర్, జక్కు శ్రీహర్షిణీ రాకెష్ లు పాల్గొంటారని లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అంబేద్కర్ సంఘ నాయకులు, కుల సంఘాల నాయకులు, అభిమానులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, మాజీ సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి కోరారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బానోతు గోవింద్ గృహములో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**- మహబూబాబాద్ మండలంలోని చీకటి చింతల తండా లో సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటిలో.**
**- తదుపరి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 10, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ మండలం, జరుపులతండ గ్రామ పంచాయతీ, పరిధిలోని చీకటి చింతల తండలోనీ సన్న బియ్యం లబ్ధిదారులైన, బానోతు గోవింద్ గృహంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితర అధికారులు,ఈ సందర్భంగా కలెక్టర్ గోవిందు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఈనెల 25 26 27 ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 10: ఏటూరునాగారం:-ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ ఏటూర్ నాగారం మండలం కేంద్రంలో గోడపత్రికల ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా జాగటి రవితేజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇప్పటివరకు విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి లేనటువంటి పరిస్థితి అదే విధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల కాక పేద మధ్యతరగతి కుటుంబాల నుండి చదువుతున్న విద్యార్థులకు అనేక ఇబ్బందులు పడుతున్నరు అని వారు అన్నారు దానితో పాటు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అద్దె భవనాలతో ఉన్నటువంటి ప్రభుత్వ భవనాలు నిర్మించాలని సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు పెంచామని హాస్టల్లో సంబరాలు జరిగింది కానీ ఇప్పటివరకు హాస్టల్లో ఎటువంటి బిల్లులు రాక వార్డెన్లు అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది అన్నారు ముఖ్యంగా ఈ ములుగు జిల్లాలో విద్య ప్రతి విద్యార్థికి అందజేయాలని ఈ సమస్యలను పరిష్కారం కోసం భవిష్యత్తులో విద్య అభివృద్ధి గురించి ఈ మహాసభలో చర్చించావ్ పోతున్నాం కావున ఈనెల 25 26 27 ఖమ్మంలో జరిగే మహాసభలను విద్యార్థి విద్యార్థులు అందరూ కలిసి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కోరుతూ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బట్ట స్వామి ,మండల అధ్యక్షులు ముఖ్యర ధనుష్, మండల నాయకులు సాయి మిథున్, రక్షయ్ , రాహుల్ తరితులు పాల్గొన్నారు

# బొమ్మ వెంకటేశ్వర్లకు మెరుగైన వైద్యం కోసం 5 లక్షలు మంజూరు

**- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, (నిజం న్యూస్)తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు ,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ని బుధవారం రాత్రి ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ లో కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్, పోటు రంగారావు టి ఎన్ టి యుసిరాష్ట్రమాజీప్రధానకార్యదర్శి సుతారవెంకటనారాయణ టిడిపిమాజీరాష్ట్రకార్యదర్శి ,ప్రెమచంద్ వ్యాస్ టిడిపి పార్లమెంట్మాజీఅదికారప్రతినిధిబోమ్మ వెంకటేశ్వర్లు. మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు,నాయకులు హరి కలిశారు.ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంకు గురైన మహబూబాబాద్ పట్టణ టిడిపి అధ్యక్షులు బోమ్మ వెంకటేశ్వర్లుకు మెరుగైన చికిత్స కోసం ఆర్దిక సాయం కోరగా చంద్రబాబు నాయుడు వెంటనే 5 .లక్ష ల రూపాయలు మంజూరు చేసినందుకు బాబు కి కృతజ్ఞతలుతెలియజేశాము.ఇటీవల భద్రాచలం ఐ టి సి ఎలక్షన్స్ లో టి ఎన్ టి యు సి ఘనవిజయం సాధించిన విషయాన్ని బాబు దృష్టికి తీసుకెల్లగా పోటు రంగారావుకి,నూతనంగా ఎన్నికైన హరిప్రసాద్ కి,వారి కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ,త్వరలో వారందరినీ కలవడానికి టైం ఇస్తావని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దారిలోసిసి రోడ్లు వేయాలి

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత**




తొర్రూరు ఏప్రిల్ 10(నిజం చెప్పుతాం)తొర్రూర్ మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్ తోరూర్ మండల అధ్యక్షుడు కళ్యాణి ఆకాష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే విద్యార్థులు సిసి రోడ్ల లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొత్తం చెత్త పేరుకుపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో చెట్లు పెరిగి బుర్దమయంగా ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల ఉపాధ్యక్షుడు మహేష్ మండల నాయకులు ప్రవీణ్ యాకన్న వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల నుండి కూలి వేతనాలు లేక అవస్థలు పడుతున్న ఉపాధి హామీ కూలీలు

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 10(నిజం న్యూస్)చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడడం జరిగింది అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలల నుండి కూలీ డబ్బులు రావడం లేదని ,చట్టం ప్రకారం వారం రోజులకు ఒకసారి డబ్బులు రావాలి చట్ట విరుద్ధంగా పనులు చేయిస్తున్నారని వారు మండిపడ్డారు, కూలీలు పనిచేసే ప్రాంతంలో. సరైన సౌకర్యాలు వాటర్ , టెంటు, మెడికల్ కిట్లు, లాంటి సౌకర్యాలు లేక కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని ముందు పెట్టి భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని భూమిలేని నిరుపేదలను అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు , ప్రభుత్వం ఉపాధి హామీతో సంబంధం లేకుండా భూమిలేని పేదలను గుర్తించి 12వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు , ప్రభుత్వం ఆర్భాటంగా చేసిన హామీలు అమలు చేయడం లేదని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు ,ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అక్కడ సౌకర్యాలు ఉన్నాయా లేవా అనేది అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి , యాదమ్మ, విజయ బాబు, సరూప విజయ యాకాంబరం , కూలీలు తదితరులు పాల్గొన్నారు

# పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 10: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఈ నెల (ఏప్రిల్) 26వ తేదీన జరిగే మెగా జాబ్ మేళా నిర్వహణకి సంబంధించిన ఏర్పాట్లను గురువారం సింగరేణి, పోలీస్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. జాబ్ మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పది వేల నుండి పదిహేను వేల మంది నిరుద్యోగ అభ్యర్థులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. టాస్క్ ప్రతినిధులను సమన్వయం చేసుకుని స్టాల్స్, రిజిస్ట్రేషన్ సెంటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు వచ్చే యువతీ, యువకులు ఇంటర్వ్యూలో పాల్గొనేలా సరిగా గైడ్ చేసేలా వాలంటీర్లను నియమించాలని సింగరేణి జీఎం ను కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు రవాణా సదుపాయం, ఎండను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, మజ్జిగ పాకెట్స్, భోజన వసతి అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయం చేసుకుని జాబ్ మేళాను సక్సెస్ చేయాలని ఎమ్మెల్యే అన్నారు.ం

# అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 10(నిజం న్యూస్)అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూవరంగల్ జిల్లా పాకాల ఆయకట్టు రైతులకి తీవ్రమైన నష్టం జరిగింది గత 3 రోజులుగా 2 సార్లు కురిసిన వడగళ్ల వర్షం 200 కిలోమీటర్ల వేగంతో వచ్చిన గాలి బీభత్సం వల్ల పొట్టకి వచ్చి ఈనినటువంటి వరి పంట పూర్తిగా నష్టం జరిగింది. వేలాది ఎకరాల్లో నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం , వ్యవసాయ శాఖ వెంటనే దిగి వచ్చి పంటల పరిశీలన చేసి వెంటనే సర్వే నిర్వహి%శీ%చి నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన డిమాండ్ చేస్తుంది.క్షేత్ర స్థాయి పరిశీలనకు 3 రోజులు అయినప్పటికీ జిల్లా యంత్రాంగం స్థానిక శాసన సభ్యుడు కనీసం స్పందించక పోవడం దురదృష్టం.రైతులకు పెట్టుబడి పూర్తి అయింది దిగుబడి చేతికి వచ్చే ఈ సమయంలో తీవ్రమైన నష్టం జరిగింది,తీర్చలేనిది నష్ట పరిహారం ఎంత ఇచ్చిన రైతుకి నష్టమే జరిగింది.రైతు భరోసా ఇవ్వకపోయినా పెట్టుబడి పెట్టీ పంటలు సాగు చేస్తే అకాల వర్ష%శీ% తో రైతులు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.ఈ ప్రాంత బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రైతు కుటుంబాలు పెద్ద ఎత్తున వివిధ దశలలో ఆందోళన చేస్తాం జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ముట్టడి చేస్తాం.వ్యవసాయ శాఖ అధికారుల తీరు దున్నపోతు మీద నీళ్లు పడ్డట్టే ఉంది. వడగళ్ల వాన ప్రభావంతో గాలి బీభత్సం తో పంట నష్టం జరిగింది. పంట మొత్తం కూడ పాలు పోసుకునే దశలో వరిగింజ తెల్లబారి పోయిన కూడ దానికి కారణాలు కుంటి సాకులు చెప్పి తప్పించుకుని తిరుగుతున్నారు ఇది మంచిది కాదు. ఈ ప్రాంతం లో రైతులు చైతన్యవంతులు గతంలో కూడా ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా నష్టం ఎవరికి జరిగితే వారికి సర్వే నిర్వహించి ఒక ఆందోళన లేకుండా చెక్కులను ఇంటికి పంపించిన చరిత్ర కేసీఆర్ గారిది..ఇవాళ ఈ నష్టం జరిగి 3 రోజులు అవుతున్న కూడ ఒక్కడు కూడ స్పందించక పోవడం దుర్మార్గం. ఆందోళనలు ప్రారంభం కాకముందే రైతులను ఆదుకోవాలి గ్రామాల వారీగా ముఖ్యంగా పంటల నమోదు జరిగింది కాబట్టి ప్రతీ రైతు వారీగా పరిశీలన చేసి జరిగిన నష్టాన్ని అంచనావేయాలని కోరుతున్నాను అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పి ఏ ఎస్ సి వైస్ చైర్మన్, మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్ , ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ముకునూర్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్

**- చెడు వ్యసనాలకు బానిస కావద్దు: ఎస్సై రమేష్మ హాదేవపూర్(పలిమెల)**



భూపాలపల్లి, ఏప్రిల్ 10,(నిజం చెపుతాం)కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా పలిమెల మండలంలోని ముకునూరు గ్రామం లో పలిమెల ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన సమాచారం తప్పకుండా పోలీస్ వారికి అందించాలని సూచించారు. అలాగే మావోయిస్టుల గురించి వివరిస్తూ, వారికి సహాయం చేయడం ఆశ్రయం ఇవ్వడం చట్టరీత్య నేరం అని, వాటికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబాకు బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని, గుడుంబా అమ్మినా తయారు చేసినా సరఫరా చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఈ విషయం లో ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎండల తీవ్రత రోజు రోజుకి పెరుగుతుండడం తో తగు జాగ్రత్తలు పాటించాలి అని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై రమేష్ తో పాటు సివిల్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పలిమెల బిజెపి పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం



మహదేవపూర్(పలిమెల) భూపాలపల్లి ఏప్రిల్ 10, (నిజం చెపుతాం)పలిమెల మండల బీజేపీ అధ్యక్షుడు జనగామ ప్రభాకర్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పలిమెల క్రియాశీల సమావేశ ఇంచార్జ్ పిలమరి సంపత్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా జనగామ ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజలతో మమేకం కావాలని, ఎమ్మెల్సీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే గెలుపు మనదే అని అన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని, పార్టీ చేసే ప్రతి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో పేదల కోసం ఉచిత బియ్యాన్ని అందిస్తుంది కేంద్రం అయితే కేవలం సన్న బియ్యానికి అదనంగా కొద్ది మొత్తాన్ని కలిపి రేషన్ బియ్యం తామే ఇస్తున్నట్లు కాంగ్రెస్ చెప్పుకుంటుందని అన్నారు. గ్రామాలలో జరుగుతున్న పనులు అన్ని కేంద్రం సహాయంతో మాత్రమే జరుగుతున్నాయని, ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధులు ఇస్తే కనీసం కూలీలకు సౌకర్యాలు కూడా కల్పించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కోయల్కర్ నిరంజన్, మండల సీనియర్ నాయకులు బాలు, నరేష్ పాల్గొన్నారు.

# అకాల వర్షం తో నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి...

**- బానోత్,వెంకన్న ఐ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు.**



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బానోతు వెంకన్న మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, రైతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురవడం వల్ల ఎకరానికి 40 వేల వరకు నష్టపోయారని వాపోయారు దీంతోపాటు మామిడి, మిర్చి బొప్పాయి అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని, పంటను బట్టి నష్టపరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు ఈదురుగాలి వర్షానికి దెబ్బతిన్న రేకుల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు అకాల వర్షం కురిస్తే పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్య, సునీల్ ఉపాధ్యక్షులు. కంచర్ల రాజు ఆర్గనైజర్ సెక్రెటరీ సంజీవ, సహాయ కార్యదర్శి నందు కో కన్వీనర్ రుద్రబోయిన మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ - సమాజ రక్షణకు సమిష్టి బాధ్యత

**- తొర్రూర్ సిఐ గణేష్**



తొర్రూరు ఏప్రిల్ 10(నిజం చెప్పుతాం ప్రస్తుతం మానవ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మాదకద్రవ్యాల వినియోగం ఒకటి. యువతను నశింపజేస్తున్న ఈ విషపు వలయం ను చేదించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరు పై ఉందని స్థానిక సీఐ గణేష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐ గణేష్ , ఎస్సై ఉపేందర్ హాజరయ్యారు.సీఐ గణేష్ మాట్లాడుతూ "మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిని మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తుంది. ఇది ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. యువత, ముఖ్యంగా విద్యార్థులు, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలి. కుటుంబ సభ్యులు పిల్లలపై నిరంతరం దృష్టి పెట్టాలి" అని సూచించారు.ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ, "ఇటీవల మాదకద్రవ్యాల అమ్మకాలు, వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెరుగుతోంది. యువత డిప్రెషన్, ఒత్తిడి వంటి పరిస్థితుల్లోకి వెళ్లి ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. వారికి మానసికంగా సహాయం చేయడం, సానుకూల మార్గనిర్దేశం ఇవ్వడం సమాజ బాధ్యత" అన్నారుమాదకద్రవ్యాల నియంత్రణకు కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు, ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు కూడా బాధ్యత వహించాలి. స్కూళ్లు, కళాశాలలు నియమితంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో జ్ఞానం, జాగ్రత్త పెంచాలి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఇప్పటికే మాదకద్రవ్యాలకు బానిసైన వారు సమాజానికి తిరిగి వచ్చేందుకు పునరావాస కేంద్రాలు, కౌన్సిలింగ్ సేవలు అవసరం. మానసిక ఆరోగ్యం కోసం వైద్యులు, సామాజిక కార్యకర్తలు కలిసి పనిచేయాలి. సమాజంలో చైతన్యాన్ని కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణ గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ సమన్వయకర్త డాక్టర్ పార్వతి, అధ్యాపకులు శాంతి కుమార్, రవీందర్ రెడ్డి, వాల్య నాయక్, సునీల్, అంజుమ్ ఆరా, కృష్ణవేణి, శ్రీనివాస్, విజయ్, రాధిక, రజిత తోపాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి: రైతు సంఘం



తొర్రూర్ ఏప్రిల్ 10(నిజం చెప్పుతాం) మండలంలో రైతుల అందుబాటులో ఉండే విధంగా తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తోరూర్ లో స్థానికంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటను విక్రయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు మండలంలో కోతలు ప్రారంభమై ఉ న్నప్పటికీ కొనుగోలు జరుగడం లేదన్నారు. ప్రభుత్వం వాతావరణం వర్ష ప్రభావం దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి చోట కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, పడగండ్ల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు .ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ అనుసరించిన విధానం వల్లే రైతులు అగచాట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో రైతులకు సౌకర్యంగా ఉండేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తడిపంటలను తగిన ధరకు కొనుగోలు చేయాలని ఆయన కోరారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తంగళ్లపల్లి, ఏప్రిల్ 10, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో మాజీ సర్పంచ్ వేముల శ్రీమతి, మాజీ ఉప సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్ధి ధారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసారు.లబ్ధి ధారులుకొండి ఉమా 18000, శ్రీపతి రుక్మిణి 16000, కల్యాడపు చంద్రమౌళి 17000రూపాయల చెక్కలను అందజేసారుఈ కార్యక్రమంలో భాగంగా, మెరుగు తిరుపతి, వేముల కిషన్, చిట్యాల నర్సయ్య, గోవిందు, నాగయ్య, వీరబత్తిని సదానందం, శంకర్, కొండి లక్ష్మి, కుచన శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలి





**- పరిపాలన చేయండి అంటే కమిషన్ల కొరకు వేంపర్లాడుతున్నారు.**
**- ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ**
**- బిఆర్ఎస్ కార్యకర్త అంటే ఖతం కేసులు పెట్టుడే :మాజీ ఏమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 10: భూపాలపల్లి మండలం, కమలాపురం, నాగారం, అజాంనగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఏమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్బంగా కమలాపురం గ్రామ కార్యకర్తలు బైక్ ర్యాలీ తీస్తూ గ్రామంలో పర్యటించి సమావేశ స్థలాన్ని చేరుకున్నారు. సమావేశం అనంతరం ఛలో వరంగల్.. పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏమ్మెల్యే గండ్ర మాట్లాడుతూప్రజల్లో ఎంతో ఆదరణ, అభిమానం పొందిన వ్యక్తి కేసిఆర్ ఉంటే గిట్లా ఉండునా అని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన చూసి ప్రజలు బాధపడుతున్నారు. కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం కొరకు పార్టీ పెట్టిండు.అన్ని రాజకీయ పార్టీల ఉద్దేశ్యం వేరు కేసిఆర్ ఉద్దేశ్యం వేరు, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీళ్ళ కాడ, నిధుల కాడ, ఉద్యోగ అవకాశాల కాడ ప్రతివిషయంలో జరుగుతున్నది.ఈ అన్యాయాలను ఎదురించాలి అంటే మన రాష్ట్రం మనకి కావాలి అని చాణుక్య రాజనీతితో, తన బుద్ధి బలంతో ఆలోచన చేసి తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి తాను వేసే ప్రతి అడుగు తెలంగాణ రాష్ట్రం కొరకు వేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలందర్నీ ఏకం చేసిన బక్క పలుచని వ్యక్తి మన కేసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మీకు నీళ్ళు ఎట్లా, నిధులు ఎట్లా, ఎలా పరిపాలన చేసుకుంటారు అని ఆనాటి ఆంధ్రపాలకులు కపట ప్రేమ చూపించారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్రం తెచ్చిన పార్టీని గెలిపించి, తెలంగాణ సాధించిన కేసిఆర్ కి పట్టం కడితే కేసిఆర్ తనదైన శైలిలో 10 సంవత్సరాలు పరిపాలన చేశారు. ప్రలోభాలకు లొంగిన ప్రజలు దొంగలకు పట్టం కట్టి అధికారం ఇస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేయడం మరిచిపోయి కేసిఆర్ పైన, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులపైన తిట్ల దండుకం సాగిస్తున్నారు. ముఖ్యమంత్రి నుండి కింది స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం ఒక్కటే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి, జైలుకు పంపించడం. పాలన చేతకాని వాళ్ళు ఎలా పరిపాలన చేయాలో కేసిఆర్ గారిని అడిగితే ప్రతిపక్ష హొదాలో సలహాలు సూచనలు ఇస్తాం. ప్రభుత్వం ఎవరైనా, పార్టీ ఏదైనా మన లక్ష్యం ఒక్కటే అదే సంక్షేమం, అభివృద్ధి లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు పరిపాలన అందించడమే మా లక్ష్యం అని అన్నారు. ప్రజలు ఇప్పుడు ఆలోచిస్తున్నారు రాజనీతిజ్ఞుడుని వదులుకొని, కమిషన్లతో,ఆప్లికేషన్ల కలెక్షన్లతో పరిపాలించే వారికా మనం అధికారాన్ని ఇచ్చింది అని బాధపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఏర్పాటు ఆవిర్భవించిన భారత రాష్ట్ర సమితి పార్టీ ఈనెల 27న 25వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంగా రజతోత్సవ వేడుకలో భాగంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలని, మన సభలోని జన ప్రభంజనం చూసి రేవంత్ రెడ్డి లాగు తడవాలి. కాబట్టి ప్రతి కార్యకర్త సమయానికి సభ స్థలానికి చేరుకునేలా ప్లాన్ చేసుకోవాలని అధిక సంఖ్యలో కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు.

# పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల చందుర్తిలో స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్





చందుర్తి ఏప్రిల్ 10(నిజం న్యూస్): గురువారం రోజున చందుర్తి మండల కేంద్రంలోని పిఎం శ్రీ ప్రాథమిక పాఠశాల, గొల్లవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు అడ్మిషన్లు తీసుకున్నారు. ఏటా ప్రభుత్వం జూన్ మాసంలో బడిబాట కార్యక్రమం ద్వారా అడ్మిషన్లు తీసుకుంటుంది. కానీ ఆ సమయం వరకు ప్రైవేట్ పాఠశాలలన్నీ ముందస్తు అడ్మిషన్లు తీసుకొని వెళ్తాయని భావించి ఈ నిర్ణయం తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో కూడా స్పెషల్ అడ్మిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత తెలిపారు. మొదటిరోజు నిర్వహించిన ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ లో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళే 30 మంది విద్యార్థుల ను నూతనంగా పాఠశాలలో చేర్చుకున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పీఎం శ్రీ ద్వారా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల గురించి, విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ అడ్మిషన్లు అడుగుతున్నామని, మొదటి రోజే 30 అడ్మిషన్ రావడం సంతోషకరమని, ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ ను ఇలాగే కొనసాగిస్తూ పిఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, ప్రాథమిక పాఠశాల గొల్లవాడ ప్రధానోపాధ్యాయులు గుర్రం బాలకిషన్, రాచకొండ ప్రసాద్, కొత్తూరి శ్రీధర్, రాకం రవికుమార్, కాపిల్ల నరేష్, మమత, స్వప్న జ్యోతి, శైలజ పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నాయకులు

తంగళ్లపల్లి, ఏప్రిల్ 10, (నిజం చెపుతాం) రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికే కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశామని మాట్లాడిన వైస్ ఛైర్మన్ తంగళ్ళపల్లి మండలం దేశాయ్ పల్లె, మల్లాపూర్, ఇందిరా నగర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ సంధర్భంగా వారు రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని సూచించిన నేతలుసన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రభు త్వం కల్పిస్తుందని తెలిపారు. బోనస్ ఇవ్వడం కలలో మాట అని ప్రతిపక్ష పార్టీలు, మధ్య దళారులు రైతులను ప్రలోభ పెట్టి అధికార పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారనీ, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడప తిప్పే పార్టీ కాదు అని తెలిపిన నాయకులు, గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించిన నాయకులు, రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, రైతులకు రెండు లక్షల రుణమాపి, రైతు భరోసా వంటి పథకాలు వంటివి దీనికి ఉదాహరణ అని తెలిపినారు.







# మండలంలోని పలు గ్రామల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర






తంగళ్లపల్లి, ఏప్రిల్ 10, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్, నర్సింహులపల్లి, బలుమాలుపల్లి గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర, జై బాపు జై భీమ్ జై సంవీదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్న నాయకులు, గ్రామస్థులు బారీగా హాజరైన గ్రామస్థులు. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి యాత్రను ప్రారంభించిన నేతలు,అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమములో నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినియోగంలోకి వచ్చిన జిల్లా పోలీసు సాయుధ దళ నూతన కార్యాలయ భవనం






**- సంతోషం వ్యక్తం చేస్తున్న సాయుధ దళ పోలీసు అధికారులు,సిబ్బంది.**

**-ఎస్పీ ని ఘనంగా సన్మానించిన సాయుధ పోలీసులు**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 10 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ చొరవతో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ భవనం పని పూర్తి చేసుకొని వినియోగంలోకి వచ్చింది.నేపథ్యంలోకి వెళితే కొత్త జిల్లాలు ప్రారంభమైనప్పటి నుండి సాయుధ దళ కార్యాలయాన్ని వనపర్తి రెడ్డి సేవా సమితి సంఘ భవనంలో తాతకాలికంగా ఏర్పాటు చేశారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి నెల 88 వేలు అద్దె చెల్లించడంతో పాటు సాయుధ పోలీసులు విధులు నిర్వహించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి తెలిసింది.నూతన పోలీసు సాయుధ దళ భవనం నిర్మాణం అసంపూర్తిగా ఉన్న విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ప్రత్యేక చొరవ తీసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ తో చర్చించారు. కలెక్టర్ నిధులనుండి 10 లక్షల రూపాయలు మరియు పెబ్బేరు షుగర్ ఫ్యాక్టరీ 2లక్షల 50వేల రూపాయల సహకారంతో సాయుధ దళ కార్యాలయ నూతన భవనం యొక్క మిగతా నిర్మాణం పూర్తి చేయించారు. అత్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి సాయుధ పోలీసు అధికారులకు,సిబ్బందికి కానుకగా ఏప్రిల్ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి డా" జితేందర్ ఐపీఎస్ తో ప్రారంభింపజేశారు.ఈ సందర్భంగా గురువారం రోజు పోలీసు సాయిధ దళ కార్యాలయ అధికారులు, సిబ్బంది పోలీసు సాయిధ దళ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హెూమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్పీ ని శాలువాతో సన్మానించారు.ఎస్పీ సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి జిల్లా ఇన్చార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఢిల్లీ లోని ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసి అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ శిక్షణ



**- వనపర్తి జిల్లా డి.పి.ఆర్.ఓ సీతారాం హాజరయ్యారు.**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 10 (నిజం చెపుతాం)ప్రపంచంలోనే అతి పెద్ద స్వతంత్ర సంస్థ అయిన భారత ఎన్నికల కమిషన్, ఎన్నికల నిర్వహణ పై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత దేశంలోని మీడియా నోడల్ అధికారులు, సోషల్ మీడియా నోడల్ అధికారులు, జిల్లా పౌర సంబంధాల అధికారుల పై ఉందని భారత ఎన్నికల ప్రధాన అధికారి గ్యానేష్ కుమార్ సూచించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ఒక్కో మీడియా నోడల్ అధికారి , సోషల్ మీడియా నోడల్ అధికారి, డి.పి. ఆర్. ఓ లకు న్యూ ఢిల్లీ లోని ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసి అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ శిక్షణ కేంద్రంలో బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి సోషల్ మీడియా నోడల్ అధికారి, డిప్యూటీ సి.ఈ.ఓ బి. హరి సింగ్, సోషల్ మీడియా నోడల్ అధికారి బి. భవాని శంకర్, వనపర్తి జిల్లా డి.పి.ఆర్. ఓ పి. సీతారాం హాజరయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భారత ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద స్వతంత్ర వ్యవస్థ భారత ఎన్నికల సంఘం అని, సుమారు 1.5 కోట్ల మంది ఉ ద్యోగులు ఎన్నికల సంఘం విధుల్లో పనిచేస్తారని పేర్కొన్నారు. ఇంత పెద్ద వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంలో ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి ప్రపంచాన్నే ఔరా అని ఆశ్చర్య పోయేలా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించడం, స్థానికంగా జరిగే అన్ని ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటు ద్వారా తీర్పు చెప్పేందుకు ఎన్నికలు ఉన్నా లేకున్న సంవత్సరానికి రెండు సార్లు స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నిక అధికారుల ద్వారా సమావేశం నిర్వహిస్తూ వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలియజేశారు. ఎన్నికల నిర్వహణను ఆర్.పి. యాక్టు, 1950, 1951, రిజిస్ట్రేషన్ యాక్టు 1960 నిబంధనలకు అనుగుణంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఒక్క ఓటరు కొరకు పోలింగ్ స్టేషన్, వాహనాలు నడవలేని అటవీ ప్రాంతాల్లో గుర్రాలు, ఒంటె ల పై ఈ .వి.యం లను పోలింగ్ సిబ్బందిని తరలించి అక్కడి ఓటర్లు ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల నిర్వహణ, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడం పై ప్రజలకు, రాజకీయ ప్రతినిధులకు వారి భాగస్వామ్యం పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తమిళనాడు, జార ండ్, న్యూ ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారులు, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన మీడియా నోడల్ అధికారులు, సోషల్ మీడియా నోడల్ అధికారులు, డి.పి.ఆర్. ఓ లు అక్కడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహా పాదయాత్ర మూడవ రోజు...

**- ఎండను లెక్కచేయని బీజెపి కార్యకర్తలు**

**-నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,రాష్ట్ర బీజెపి కార్యవర్గ సభ్యులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 10 (నిజం చెపుతాం)శక్తిమంతమైన భారత్ నిర్మాణంలో భాగంగా, షాద్‌నగర్ నియోజకవర్గంలో చౌదమ్మ గుట్ట నుండి యాదగిరి గుట్ట వరకు జరుగుతున్న బీజేపీ మహా పాదయాత్ర మూడవ రోజుకు విజయవంతంగా అడుగుపెట్టింది. ఎండిన ఎండ, దూసుకొనే పాదవు మార్గం%ా% ఇవేమీ మన బీజేపీ కార్యకర్తలను ఆపలేకపోయాయి. పాదయాత్రలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. భారీగా కార్యకర్తలు, యువత పాదయాత్రలో పాల్గొనడం చూసి ఆయన ఉత్సాహంతో మాట్లాడుతూ:ఈ ఎండ తట్టుకొని, నలుదిశలా పాదయాత్రకు నడుస్తున్న మీ నిబద్ధత చూసి గర్వంగా ఉంది.మీరు లాంటి కార్యకర్తలే భాజపా బలమూ, భవిష్యత్తు కూడా. మీరు ఉంటే కాంగ్రెస్ రాక్షస పాలన మట్టుపడటం ఖాయం!" అని గర్జించారు.పాదయాత్ర గ్రామాల్లోకి అడుగుపెట్టిన ప్రతిసారి జనాల నుండి నినాదాలు, బాజాలు, పూలతో స్వాగతం ఇదే ప్రజల మనస్సుల్లో భాజపా పట్ల నమ్మకానికి నిదర్శనం. ప్రజల మద్దతుతో షాద్‌నగర్ నుంచే తెలంగాణలో మార్పు కొలదిద్దుతామని నేతలు ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పాలన, అమలు కాని హామీలు, ప్రజల భూముల అమ్మకాలు ఇవన్నీ జనాల మనస్సుల్లో వ్యతిరేకతను పెంచాయని, ఈ పాదయాత్ర ద్వారా ప్రతి ఇంటికి బీజేపీ ధ్వని చేర్చుతామని చెప్పారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం...



కేశంపేట ఏప్రిల్ 10(నిజం చెపుతాం)పోషకాలతో కూడిన ఆహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని కొత్తపేట సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ శమంత అన్నారు.గురువారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వ హించారు.ఇందులో భాగంగా గర్భిణులు,బాలింతలు,చిన్నపిల్లలు,కిశోర బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పోషక పదార్థాలను ప్రదర్శించారు.తల్లిపాల విశిష్టత,పోషక విలువల గురించి స్థానికులకు అంగన్ వాడీ టీచర్లు అవగాహన కల్పించారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శశికళ,శివలీల,సువర్ణ,ఆశా కర్త అరుణలు,గర్భిణీలు,బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# హనుమాన్ మాల ధారణ మండల దీక్షలు ప్రారంభం

**- శ్రీ వీరాంజనేయ స్వామి సన్నిధికి గంట ప్రదానం చేసిన భక్తులు రాగిరి కేశవులు**






ఏదుల మండలం రిపోర్టర్ 10 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఏదుల మండలం లో శ్రీ ఏదుల ఎర్రగట్టు శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో శ్రీ హనుమాన్ మాలాధారణ శ్రీ జయరాం గురు స్వామిచే మండలాల లేదా మండల మాలాధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మాలాధారణ కార్యక్రమం విజయవంతం చేయగలరు.రాగిరి కేశవులు,ఎర్రమోని చిన్న ఉషాన్,27 కేజీల గంటా,మరియు కేజి బావ్ గంటా గుడి కి ప్రదానం చేసిన దాతలు.

# పరిధి దాటి వైద్యం చేసి మీపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకోవద్దు - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- ధన్వంతరి గ్రామీణ వైద్యుల సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎమ్మెల్యే**




షాద్ నగర్ ఏప్రిల్ 10 (నిజం చెపుతాం )బీఆర్ఎంపీ లు ఎట్టి పరిస్థితుల్లో పరిధి దాటి వైద్యం చేయవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు కోరారు. ఈ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... అర్ంపిలు ఎట్టి పరిస్థితుల్లో పరిధి దాటి వైద్యం చేయవద్దని కోరారు.గ్రామాల్లో అందుబాటులో ఉండి అత్యవసర సమయాల్లో వైద్యం చేస్తున్న అర్ంపిలపై గ్రామాల్లో మంచి నమ్మకం ఉందని,ఆ నమ్మకాన్ని పరిధి దాటి వైద్యం చేసి పోగొట్టుకోవద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో రోగిని ప్రభుత్వ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని కోరారు.కానీ డబ్బులకు ఆశపడి రిస్క్ తో కూడిన వైద్యం మాత్రం అందించవద్దని తెలిపారు. గతంలో జరిగిన ఉదంతాలు పునరావృతం కాకుండా జాగ్రత పడాలని కోరారు. అతి త్వరలో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వైద్యులతో ధన్వంతరి గ్రామీణ వైద్యుల బృందంతో ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ధన్వంతరి గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం నడుచుకోవాలని కోరారు అలాగే ప్రభుత్వ అధికారులు, డిఎంహెచ్ఓ ల యొక్క ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘ నాయకులు,గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శ - ఆర్థిక సహాయం

**- మాజీ ఏంఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి..**



మాద్గుల ఏప్రిల్ 10 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన కట్ట చెన్నమ్మ బుధవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కోల్కులపల్లి తాజా మాజీ ఎంపీటీసీ బట్టు కిషన్ రెడ్డి కట్ట చెన్నమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వ్యక్తిగతంగా 3000 రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పరామర్శించిన వారిలో ఎనుక శ్రీశైలం,నాగిళ్ల సత్తయ్య, పదాల కృష్ణయ్య,లింగయ్య, నరేందర్,ఆనంద్,సతీష్ చెన్నకేశవులు,నరేష్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# అంబర్పేట్ ప్రేమ్ నగర్ లో కచ్చా మోరి నాలాలోమట్టి తీయడం జరిగింది



అంబర్పేట్: ఏప్రిల్10( నిజం చెపుతాం ) అంబర్ పేట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు ప్రేమ్ నగర్ లో ఇటీవల కచ్చా మోరి నాలాలో నుండి తీసినటువంటి మట్టి కుప్పలను సంబంధిత సిబ్బందిచే తొలగింప చేయిస్తున్న అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పాక నర్సింగ్ గంగపుత్ర ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,స్థానిక బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు కార్యవర్గం ఎన్నిక




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నిజం చెపుతాం):- లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. సందీప్ గార్డెన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అధ్యక్షుడిగా అబ్బాయి లింబాద్రి, కార్యదర్శిగా పెట్టిగాడి రామచేంద్ర, కోశాధికారిగా అంకం రాజేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా చెన్న రవీంద్రనాథ్ గుప్తా, పెట్టిగాడి శ్రీనివాసన్ను ఎన్నుకున్నారు

# అమృత్ -2 నిధులపై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నిజం చెపుతాం):- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మున్సిపల్ కార్పొరేషన్కు అమృత్ -2 కింద జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రూ.162 కోట్లు, వాటర్ సప్లైకి రూ. 217 కోట్ల మంజూరైనట్లు అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ తెలిపారు. నిధులపై గురువారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అధికారులు నిధులపై మాట్లాడుతూ.. నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం, 45 కొత్తవి నిర్మాణం యజిడి కి.మీ పైప్ లైన్ వేసినట్లు తెలిపారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయ డాక్టరేట్ అందుకున్న ఉప్పల్ కళాశాల అధ్యాపకుడు పోతరాజు వెంకటేశ్వర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 10 ( నిజం చెపుతా) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లోని చరిత్ర విభాగంలో అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న పోతరాజు వెంకటేశ్వర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పిహెచ్.డి పట్టాను పొందినాడు. "తెలంగాణ ఉద్యమంలో మాదిగల పాత్ర" అనే అంశంపై ఆచార్య డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ లావణ్య చేతుల మీదుగా పీహెచ్డి డిగ్రీ పొందారు. డా. పోతరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీహెచ్డి డిగ్రీ పొందడంలో ఎన్నో సవాళ్ళని అధిగమించడంలో సహకారం అందించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. పోతరాజు వెంకటేశ్వర్లు ని కళాశాల ప్రిన్సిపల్ డా. కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్ రవిప్రసాద్, అకడమిక్ కో ఆర్డినేటర్ కె గీత, స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డా.జి.తిరుపతయ్య, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్ మరియు ఇతర అధ్యాపక బృందం, విద్యార్థి బృందం సన్మానించి అభినందించారు.



# భూములు పరిశీలించేందుకు హైదరాబాద్ చేరుకున్న సుప్రీం కమిటీ

**- నేషనలిస్ట్ హబ్" న్యూస్ ఏపీ%ద% టి ఎస్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 10 ( నిజం చెపుతాకంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం విషయం తెలిసిందే, దీనిపై క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని సర్వోన్నత న్యాయస్థానం కమిటీకి ఆదేశాలు జారీ చేసింది, వాస్తవ పరిస్థితులు అధ్యయనం చేసేందుకు నిన్న సాయంత్రం 7:45 గంటలకు ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న పర్యావరణ, అటవీ శాఖల సాధికారిక కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్, మరో ముగ్గురు సభ్యులు గురువారం ఉదయం 10 గంటలకు గచ్చిబౌలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకోనున్న సుప్రీంకోర్టు పరిధిలోని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ, కంచె గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయి పరిశీలన, వాస్తవ పరిస్థితుల అధ్యయనం, మధ్యాహ్నం 2 గంటలకు ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం కానున్న కమిటీ.




# నాచారం హిందూ స్మశానవాటికను వైకుంఠ ధామం గా తీర్చి దిద్దుతా...

**- కార్పొరేటర్ శాంతి సాయిజెన్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 10 ( నిజం చెపుతా) నాచారం ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికలో చాలా కాలం క్రితం నిర్మించిన స్నానాల గదులు మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి వీటి స్థానంలో కొత్త మరుగుదొడ్లు స్నానాల గదుల నిర్మాణానికి, అలాగే ఒక అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారు చేయడమైనది. ఇదే విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి స్మశాన వాటికను పర్యటించారు. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ ఏ ఈ కీర్తి క్వాలిటీ డి ఈ పవన్ ఏ ఈ వినీత్ టిఆర్ఎస్ నాయకులు దాసరి కర్ణ కట్ట బుచ్చన్న గౌడ్ చిలుక శంకర్ రామచందర్ వినయ్ మల్లికార్జున గౌడ్, యాదగిరి కృష్ణ శ్రీరాములు వెంకటేశ్వర్లు వాసు తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిది..

**- తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 10 ( నిజంచెపుతాం)ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. గురువారం నాడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందచేశారు. (1) బట్ల కవిత జగన్ గూడ గ్రామం, శామీర్పేట్ మండలం 60,000 (2)జనగామ బాల కృష్ణ బాలాజీనగర్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 60,000 (3.)కంస్యమ్మ కేశవ్పూర్ గ్రామ, శామీర్పేట్ మండలం 44,000(4) కయ్యం సునీత జగన్ గూడ గ్రామం, శామీర్పేట్ మండలం 60,000(5)సాదిక్ ఇక్బాల్ కేశారం గ్రామం, శామీర్పేట్ మండలం 60,000 (6)కప్పల వెంకటేష్ దమ్మాయిగూడ మున్సిపాలిటీ 44,000,,,



# బైక్ అదుపు తప్పి ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం



కోటగిరి, (నిజం చెబుతాం ఏప్రిల్ 10): పోతంగల్ మండల కేంద్రం నుండి హంగర్గా గ్రామం కు ఇద్దరు నేరెళ్ల కిరణ్, అనిల్ బైక్ పై వెళ్తుండగా బైక్ అదుపు తప్పి చెట్టుకి ఢీకొని నేరెళ్ల కిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. క్షతగాత్రుడు అనిల్ పరిస్థితి విషమంగా ఉండడంతో బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు పోలీసులు తెలిపారు.

# జిల్లా జనరల్ ఆసుపత్రి లో ప్రపంచ హోమియో దినోత్సవం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (నిజం చెపుతాం):- ప్రపంచ హోమియో దినోత్సవం సందర్భంగా జిల్లా జనరల్ ఆసుపత్రి లో హోమియో పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనీమన్ జయంతి నిర్వహించారు.శామ్యూల్ ఫోటో కు ఆయుష్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ జె.గంగదాసు పూల మాల వేసి ఘనముగా నివాళులు అర్పించారు. డాక్టర్ మాట్లాడుతూ. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని హోమియో పతి వైద్య విధానాన్ని మానవ జాతికి అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్ లో సుమారు 80 లక్షల నిధులతో సిసి రోడ్ల శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి,కార్పొరేటర్ బన్నాల

**- అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్**

**- నిధులకు కొరత లేదు ... అభివృద్ధికి హద్దు లేదు.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 10 ( నిజం చెపుతా) చిలుకానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ, న్యూ రాంనగర్ కాలనీ, రాఘవేంద్ర నగర్ కాలనీ లో సుమారు 80 లక్షల నిధుల వ్యయం తో ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఫార్మర్ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి సిసి రోడ్ల శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ 70 శాతం స్లమ్ ఏరియా ఉండడం కారణంగా ఎక్కువ నిధులు వెచ్చించి చిల్కానగర్ డివిజన్ కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని డివిజన్ లో సుమారు 80% పనులు పూర్తి చేశామని మిగతా 20 శాతం పనులను కూడా తొందరలో పూర్తి చేస్తామని ఎక్కడ కాళి ప్రభుత్వ స్థలాలు పార్కులలో ఓపెన్ జిమ్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రణాళిక బద్ధంగా వచ్చిన నిధులను స్ట్రామ్ వాటర్ డ్రైన్ ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ అనంతరం సిసి రోడ్లతో ఒక ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని వారిని అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో నాలుగు 4 సంవత్సరాలల్లో సుమారు 85 కోట్ల రూపాయల నిధులు వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించడం జరిగిందని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధులు వెచ్చించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అనునిత్యం అధికారులను సంప్రదిస్తూ పెద్ద ఎత్తున నిధులు కేటాయించ చేసే విషయంలో సహకరిస్తున్నందుకు వారికి డివిజన్ ప్రజల తరఫున మా తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని కొనియాడారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డి ఇ వినీల్ గౌడ్, ఏఈ రాధిక , వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు కాలనీల, బస్తీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుంది

**- రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాయడమే-**

**- రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది-**

**- రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర-**

**- తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య-**

కోదాడ, ఏప్రిల్ 10 (నిజం చెపుతాం)కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు రెండు నియోజకవర్గాల సమన్వయకర్తగా కోదాడ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ముత్తినేని వీరయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తున్నారని రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాయడమే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను నెరవేర్చిందని ముఖ్యంగా మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని గత పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తిరిగి బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అరాచకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, మదర్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, బాబా, లక్ష్మీనారాయణ, నిరంజన్, సైదిబాబు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం పునఃర్నిర్మాణానికి 2,50,000,

**- మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వరావు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఏప్రిల్ 10 ( నిజం చెపుతా)రామాంతపూర్ డివిజన్ ,న్యూ గోఖలే నగర్ శ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ట రజతోత్సవ ఆహ్వాన కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వరావు పాల్గొని ఆలయం పునర్నిర్మాణానికి 2,50,000 ,రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇచ్చారు ,ఆలయ కమిటీ వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో మురళీధర్ , దయాకర్ రెడ్డి ,నగేష్ గుప్తా ,రాజి రెడ్డి , చంద్రా రెడ్డి ,రేవు నరసింహ ,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు,



# ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్ఎస్‌యుఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 10 (నిజం చెపుతాం) నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (. ఎన్ ఎస్ యు ఐ .) 55 వ దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ మేడ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన వవస్థాపక వేడుకల లో ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులతో కలిసి జెండా ఎగరవేయటం జరిగింది ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నీ గురించి మాట్లాడుతూ మన భారతదేశం లో ప్రధాన రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ అయిన మన నేషనల్ కాంగ్రెస్ పార్టీ 1971 ఏప్రిల్ 09 న ఇందిరాగాంధీ జాతీయ విద్యార్థి సంస్థ గా ఏర్పాటు చేశారు.. విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఒక ఎజెండాగా ఎన్ ఎస్ యు ఐ సుదీర్ఘ పోరాటం చేస్తుంది.భారతదేశం లోని విద్యార్థులు యువత ప్రయోజనాల ను ప్రాతినిత్యం వహించడం, అలాగే రాజకీయ సామాజిక సమస్యలలో వారిని నిమగ్నం చేయటం ఎన్ ఎస్ యు ఐ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు.. అదే పోరాట స్ఫూర్తి తో 55 వ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి లోకానికి అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ అనుబంధం విద్యార్థులు తదితర నాయకులు పాల్గొన్నారు,



# గోమాతలకు గ్రాసం (గడ్డి) పంపిణీ చేసిన భక్తులు

గరిడేపల్లి ఏప్రిల్ 10 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం నుండి మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సన్నిధానం లో ఉన్నటువంటి గోమాతలకు ఆరు ట్రాక్టర్ల గడ్డిని అందజేశారు. గురువారం రోజు గడ్డి దాతలు పాతకోటి శ్రీనివాసరెడ్డి లక్ష్మి దంపతులు, కొలిపాక వెంకన్న కవిత దంపతులు, పెండెం వెంకన్న దుర్గమ్మ దంపతులు, కుక్కునూరు గురవయ్య గంగమ్మ దంపతులు, కుక్కునూరి గౌతమ్ శిరీష దంపతులు, వెదుళ్ళ మోహన్ రెడ్డి దంపతులు, ఆర్ ట్రాక్టర్ల గడ్డిని అందజేశారు. గడ్డి తరలించడం కోసం నేను సైతం అంటూ తమ వంతుగా తన సొంత ట్రాక్టర్లు డీజిల్ ఖర్చుతో సహా తామే భరాయించుకొని ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ల బక్కయ్య, ఎడవెల్లి వెంకటరెడ్డి, చిట్టబోయిన శ్రీను, కొలిపాక శ్రీను, వీరస్వామి చామకూరి కాశయ్య, కొలిపాక పెద్ద నాగయ్య, మేదాల గంగాధర్, జిట్టబోయిన నాగయ్య మరియు భక్తులు పాల్గొన్నారు.



# జీతం కోసం ధర్నా చేసిన ప్రైవేటు స్కూల్ టీచర్

**- జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టీచర్ డిమాండ్**




తుంగతుర్తి ఏప్రిల్ 11 నిజం చెపుతాంతాను చదువు చెప్పే పాఠశాల ముందు పిల్లలు చూస్తూ ఉండగా ఓ ఉపాధ్యాయుడు జీతం కోసం బైఠాయించడంతో పలువురికి కన్నీరు తెప్పించింది. పాఠశాలలో గత రెండు నెలలుగా జీతం అందకపోవడంతో ప్రైవేట్ టీచర్ ధర్నా చేసిన సంఘటన గురువారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జిల్లా కేంద్రానికి చెందిన ఎస్ఎల్ కే స్కూల్ లో పోలుమల్లకి చెందిన నల్ల ఆదిరెడ్డి ఇంగ్లీష్ బోధించేందుకు జూన్లో జాయిన్ అయ్యాడు. అప్పటినుండి అడపాదడపగా జీతం ఇస్తుండగా ఆదిరెడ్డికి కుటుంబం గడవడానికి ఇబ్బందిగా ఉంది. దీంతో ఆయన మార్చి 24న స్కూల్ కి వెళ్లడం మానేసి జీవనోపాధి కోసం కూలి పనికి,సుతారి పనికి వెళ్తున్నట్లు ఆయన పేర్కొంటున్నాడు. ఫిబ్రవరి,మార్చి 24 వరకు సుమారు 18వేలు జీతం రావాలని పాఠశాలకు రావడంతో మేనేజ్మెంట్ అందుబాటులో లేకపోవడంతో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. పూట గడవని పరిస్థితి ఉందని ఎంత బ్రతిమలాడినా ఈనెల 17న మొత్తం జీతం ఇస్తానని మేనేజ్మెంట్ పేర్కొన్నదని ఆదిరెడ్డి తెలిపారు. జిల్లా విద్యాధికారి పట్టించుకొని జీతం ఇప్పించాలని కోరుతున్నాడు.

# ఎస్.ఎఫ్.ఐ నేరేడుచర్ల మండల నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా వర్షిత్, ప్రధాన కార్యదర్శిగా పోలేబోయిన జస్వంత్ ఏకగ్రీవ ఎంపిక.**



నేరేడుచర్ల ఏప్రిల్ 11( నిజం చెపుతాం న్యూస్) నేరేడుచర్ల మండల ఎస్. ఎఫ్. ఐ. నూతన కమిటీని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ఎన్.వర్షిత్, పోలె బోయిన జశ్వంత్, కమిటీ సభ్యులుగా నిమ్మల గణేష్, కమల్, సాయి పవన్, రాహుల్,రేవంత్, సైదా శివ, శ్రీరామ్ అజయ్, అభి, తదితరులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సంఘ నిర్మాణం చేస్తూసంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని, విద్యారంగ సమస్యల పైన సమరశీల పోరాటాలు నిర్వహిస్థామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, చిగుర్ల రాజు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి



కోదాడ, ఏప్రిల్ 10 (నిజం చెపుతాం) సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం విచారకరమని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేసారు. కోదాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్యులు సతమతమౌతున్న తరుణంలో వంట గ్యాస్ సిలిండర్ ధర పెరగటం పెనం మీంచి పొయ్యిలో పడ్డ చందంగా అయ్యిందని అన్నారు. క్రూడాయిల్ ధరలు తగ్గుతున్న సమయంలో వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం సమంజసం కాదని చెప్పారు. తెలంగాణా నుండి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించి ఇచ్చిన రాష్ట్ర ప్రజల నెత్తిన వంట గ్యాస్ సిలిండర్ పేరిట అదనపు భారం వేయడం భావ్యం కాదని అన్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని, రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు సైతం పెంచిన వంట గ్యాస్ ధర తగ్గింపుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో షేక్ బాబాషరూపుద్దీన్, పెంటి సత్యనారాయణ, కోదాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే వరం...

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి.**



నేరేడుచర్ల ఏప్రిల్ 11 (నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులు 11వ వార్డుకు చెందిన కల్లూరి పద్మ వైఫ్ ఆఫ్ రామలింగం కు మునిసిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి కలిసి లబ్ధిదారులకి కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో నేరేడుచర్ల పట్టణం అన్ని విధాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకెళుతుందని, అర్హులైన పేదలందరు సన్న బియ్యం తింటున్నారని, నేడు మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణం ప్రయాణిస్తున్నారని, ఉచిత విద్యుత్ తో పేదలందరికీ ఉచిత కరెంటు ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు కృష్ణారెడ్డి, మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుషేక్ ఇస్తియాక్, శ్రీరామ్ రెడ్డి, సుఖేందర్ గౌడ్, వీరబాబు పో రెడ్డి పాపిరెడ్డి, మాదురి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధిని కోరుకునే నాయకున్ని కోల్పోయాం

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్**



తుంగతుర్తి ఏప్రిల్ 10 నిజం చెపుతాంపేద ప్రజల అభ్యున్నతిని కోరే నాయకుడు దాయం విక్రమ్ రెడ్డిని కోల్పోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారంతుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో మాజీ మార్కెట్ చైర్మన్ దాయం విక్రమ్ రెడ్డి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులైన దాయం సుజాత, దాయం ఝాన్సీ రెడ్డి, దాయం పృథ్వి రెడ్డిలను పరామర్శించి, మాట్లాడారు. విక్రం రెడ్డి రాజకీయ జీవితంలో రెండుమార్లు సర్పంచ్ గా ,ఒక మారు తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ గా పదవులు పొందినప్పటికీ ఏనాడు కూడా, సంపాదన మీద తన మనసు పెట్టకుండా ప్రజల కోసమే నిరంతరం శ్రమించిన నాయకుడు విక్రమ్ రెడ్డి అని కొనియాడారు. ఆయన గ్రామంలో చేసిన సేవలు మరువలేని మని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీచెర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు మండల పార్టీ అధ్యక్షులు, తాటికొండ సీతయ్య వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ తునికి సాయిలు కొండగడుపుల నాగయ్య తునికి లక్ష్మి గుండ గాని దుర్గయ్య మాజీ ఎంపీపీలు గుండ గాని కవితా రాములు గౌడ్ గోపగాని రమేష్ మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శిక్షణ



తిరుమలగిరి నిజం చెప్తాం తిరుమలగిరి మున్సిపాలిటీ 8వ వార్డు అనంతరం అంగన్వాడి కేంద్రంలో తల్లులకి తుంగతుర్తి సిడిపిఓ శ్రీజ గారు మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గర్భిణిగా ఉన్న 280 రోజులు బిడ్డ పుట్టినంక రెండు సంవత్సరాలు అంటే 720 రోజులు వరకు మొత్తం వెయ్యి రోజులు గురించి పాటించవలసిన జాగ్రత్తల గురించి రక్తహీనత రాకుండా ఆకుకూరలు పప్పులు చిరుధాన్యాల గురించి వివరించి వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ గురించి పూర్తిగా వివరించి చెప్పడం జరిగింది. అనంతరం అన్నప్రాసన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కందుకూరిమంగమ్మ గారు, ఏఎన్ఎం బేబీ గారు, అంగన్వాడి టీచర్లు ధనమ్మ, వెంకటమ్మ, ఆశ వర్కర్ దసరమ్మ, అంగన్వాడి హెల్పర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి




హుజూర్ నగర్ ఏప్రిల్ 10 నిజం చెపుతాం న్యూస్ వ్య.కా.సం నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి ఈనెల 12వ తేదీన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు అనుబంధం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు గురువారం నాడు ఆయన హుజూర్ నగర్లో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ..... వ్యవసాయం యాంత్రికరణ అయిన నేపథ్యంలో జీవించేందుకు రెక్కలు తప్ప ఇక ఎలాంటి జీవనఆధారం లేని వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని కనీసం సంవత్సరానికి రెండు వందల రోజుల పని కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయల వేతనం అందించాలని ఉపాధి కూలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోగా ఇటీవల కాలంలో కేవలం ఏడు రూపాయల వ్యతిరేకించి చేతులు దులుపుకోవడం ఉపాధి కూలీలను అవమానించడమే అని ఆయన అన్నారు ఈ వేసవిలో మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యంతో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు టెంట్లు పనిముట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా కూలీలను హింస పెడుతూ పైశాచిక ఆనందం అనుభవిస్తున్నది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ సిపిఐ హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రమేష్ రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల రమేష్ మామిడి నరసయ్య మామిడి వెంకయ్య జక్కుల రమణ ఈ కార్యక్రమంలో తదితరులుపాల్గొన్నారు

# వైభవంగా శ్రీకోదండ రామాలయ తొలి వార్షికోత్సవ వేడుకలు





**- నేత్రపర్వంగా శాంతి కళ్యాణ మహోత్సవం.**

నేరేడుచర్ల ఆగస్టు 10 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్లలో నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం తొలి యేడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి , ధర్మకర్త రాచకొండ నాగ మాధవ్ ల నేతృత్వం లో ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసా శాస్త్రి, ఉపేంద్ర శర్మ ల ఆధ్వర్యంలో మొదట గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రవసనం అనంతరం పంచామృతాల కళాశాలతో స్వామివారిలను అభిషేకించారు. అనంతరం పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. తదనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై సీతారాముల శాంతి కళ్యాణ వేడుకలు శాస్త్రోక్తంగా సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నేత్రపర్వంగా జరిగిన కళ్యాణ వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రామ్మోహన్ రావు, కోశాధికారి టి ఎన్ స్వామి,పులిజాల వెంకట రమణారావు ,గోళ్ళ సుధాకర్,యీగా శ్రీనివాస రావు, ఉప్పల కృపాకర్, నాగండ్ల శ్రీధర్, యడవల్లి వెంకటరెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, మాశెట్టి సైదయ్య, పివిటి, చిత్తనూరు సత్యనారాయణ, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు,పొనుగోటి జంగయ్య, రెడ్డిమల్ల వెంకట రమణారెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, మురారిశెట్టి రమేష్, కొణతం చిన్న సీతారామ్ రెడ్డి, కొణతం నారాయణరెడ్డి , భువనగిరి అంజయ్య, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి,మల్లారెడ్డి,
తాటికొండ సత్యనారాయణ రెడ్డి, యర్రంశెట్టి జానయ్య, రామ్ రెడ్డి, జెట్టి వెంకటేశ్వర్లు జింకల భాస్కర్, బాలెన సైదులు, కుంకు చిన్నయ్య, మర్రు శ్రీనివాసరావు,కాలం సైదులు, మహిళలు,భక్తులు,పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషణ కోసం పోషణ పక్షోత్సవం

హుజూర్ నగర్ ఏప్రిల్ 10 నిజం చెపుతాం న్యూస్ గర్భిణీ స్త్రీలు, తల్లులు మరియు పిల్లలకు సమగ్ర అభివృద్ధి మరియు తగినంత పోషకాహారాన్ని నిర్ధారించడం పోషణ పక్షోత్సవ లక్ష్యమని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ అన్నారు. ఈరోజు హుజూర్ నగర్ లోని 7వ సెంటర్ లో నిర్వహించిన పోషణ పక్షోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో ఎదుగుదల లోపం, పోషకాహార లోపం, రక్తహీనత మరియు తక్కువ బరువుతో జనన శిశువుల స్థాయిని తగ్గించడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. అనంతరం చేతులు శుభ్రపరచుకుని విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల రామకృష్ణ, అంగన్వాడి టీచర్ రేణుక, రాణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



హుజూర్ నగర్ ఏప్రిల్ 10 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ 25వ వార్డ్ సీతారాం నగర్ కు సంబంధించిన పోశబోయిన రాజేష్ గత సంవత్సరం జరిగిన సర్జరీకి సంబంధించిన 24,000 రూపాయలు చెక్ ను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో హుజూర్నగర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సులువచంద్రశేఖర్ చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన 2023 డిసెంబర్ 7వ తేదీ నుండి ఈరోజు వరకు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ పొందిన లబ్ధిదారులు గల నియోజకవర్గంగా హుజూర్ నగర్ మొదటి స్థానంలో ఉన్నదని, తెలంగాణ రాష్ట్రంలో ఈమధ్య జరిగిన సర్వే లో అభివృద్ధిలో 119 నియోజకవర్గాల్లో ఉత్తంకుమార్ రెడ్డి తొమ్మిదవ స్థానంలో ఉన్నారని, రాష్ట్రంలో కీలక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న కూడా హుజూర్ నగర్ నియోజకవర్గము మీద ప్రత్యేక శ్రద్ధ చూపి ఇక్కడ ప్రజల గురించి, నియోజకవర్గ అభివృద్ధి గురించి నిత్యం ఆలోచనలు, ప్రణాళికలు రచిస్తూనే ఉంటారని, రాబోయే రోజుల్లో హుజూర్ నగర్ మరింత అభివృద్ధి చెంద నున్నదని వారు తెలియజేశార ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుపాటి బాబురావు, పిల్లి శివ దగ్గుపాటి రమేష్ , పోశబోయిన.శ్రీనువాస్ , పోశబోయిన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# వేసవి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

చర్ల ఏప్రిల్ 10 (నిజం న్యూస్ )మండల పరిధిలోని సత్యనారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని కుదునూరు గ్రామంలో ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఎస్.లావణ్య గురువారం ప్రారంభించారు సొసైటీ పరిధిలో ఆర్ కొత్తగూడెం తేగడ ముమ్మిడివరం మామిడిగూడెం కుర్నపల్లి లో.కొనుగోలు కేంద్రా కూడాలు ప్రారంభించనున్నట్లు వ్యవసాయ అధికారి ఎస్. లావణ్య తెలిపారు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారంగా ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్ముకోవాలని తెలియజేశారు. క్వింటాకు లావు ధాన్యం రూ.2300 లు. సన్న ధాన్యానికి రు. 2320 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలియజేశారు.అంతే కాకుండా సన్న రకం ధాన్యానికి రూ 500 రూపాయలు బోనస్ వస్తుందని తెలియజేశారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యాన్ని శుద్ధి చేసి తదుపరి ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణ. సీఈఓ దొడ్డి రామచంద్ర ప్రభు.ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పాలకవర్గ సభ్యులు పి. సీతాపతి టి గోపాలరావు. బి. బిక్షం. ఐ వాణి. సంఘ సభ్యులు. కుమార్ రాజా ఎన్ శేషగిరిరావు. ఏ విజయ భాస్కర్ రెడ్డి. ఎన్ సత్యనారాయణ ఎం జోగారావు టి విష్ణుమూర్తి పి సూరిబాబు. ఎం శేఖర్ సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



# కన్నీరు మున్నీరుగ రైతులు...

**- ఆవేదంతో చెబుతున్న రైతులు**
**- సిపిఎం కార్యవర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి**
**- సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : బూర్గంపాడు మండలం మార్కెట్ యార్డులో రైతులు ధాన్యం మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు అక్కడ ఉన్న మార్కెట్ అధికారులు సొసైటీ అధికారులు పర్దాలు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయి మొక్కలు వస్తున్నాయని రైతులు తెలిపారు సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని సందర్శించాం ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వల్ల రైతు పంట తడిసి ముద్దయిందని ఒక రైతు ఆవేదంతో చెప్పాటం మీ కాళ్లు పట్టుకుంటా నా ధాన్యం తడిసిపోతుంది పర్దాల ఇవ్వండి మీరు ఇవ్వకపోతే పురుగుల మందు తాగి చనిపోతా అని వేడుకొన్న కూడా అధికారులు స్పందించలేదు ఆ రైతు ఈరోజు కన్నీరు పెడుతూ చెప్పిన ఘటన బాధేసింది అందుకు అధికారుల మార్కెట్ కార్యదర్శి అందుబాటులో లేకపోవడం వారి పైన చర్యలు తీసుకోవాలని తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని పర్దాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, ఎస్.కె అబిదా, రాయల వెంకటేశ్వర్లు, కత్రి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం...

తల్లాడ ఏప్రిల్ 10 (నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం పినపాక పల్లె దవాఖాన పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు అదే విధంగా అంగన్వాడి స్కూల్ కూడా ఈరోజు పరిశీలన చేయడం జరిగినది హాస్పిటల్ నందు రోజుకు ఓపీలు ఎంతమందిస్తున్నారు ఎండాకాలం చేత పిల్లల పట్ల వృద్ధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది అదేవిధంగా హాస్పిటల్ నందు సరైన పరికరాలు మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పడం జరిగినది అదేవిధంగా అంగన్వాడి స్కూల్ నందు చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి బాలింతలు గర్భిణీ స్త్రీలు పట్ల టీచర్స్ ఆయా తగిన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పటం జరిగినది హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షుడు



# గుడుంబా స్థావరాలపై దాడి...

**- మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10: (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మణుగూరు మండలంలో పెద్ద పల్లి గొత్తికోయ గుంపు మరియు పగిడేరు లో ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో గుడుంబా తయారీ స్థావరాలపై మణుగూరు ఎక్సైజ్ %ౖ% పోలీసు వారు సంయుక్తంగా దాడులు నిర్వహించి సుమారు 800 లీటర్ల ఇప్ప పువ్వు పానకాన్ని ధ్వంసం చేశారు.అనేక ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి గుడుంబా తయారీకి ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలను తమ సమీపంలో గుర్తించినపుడు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# ఆ..భూమి మాదే మేము ఎవరికి ఇవ్వలేదు

పినపాక నియోజకవర్గం నిజం చెప్తావు ప్రతినిధి ఏప్రిల్.10 కావాలనే కొందరు భూ వివాదానికి తెరలేపుతున్నారు. భూ ఆధారాలన్నీ మాకు ఉన్నాయి.అశ్వాపురం:మండలంలోనీ రామచంద్రాపురం గ్రామ సమీపంలో గల సర్వే నంబర్ 190/129 ఎ లో గల భూమిపై సర్వాధికారాలు నాకే ఉన్నాయని కనకమేడల రామ కోటేశ్వరరావు తెలిపారు..గురువారం విలేకర్ల తో మాట్లాడుతూ.ఆ భూమిపైకి రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మా భూమిలో కంచె నిర్మాణం చేస్తుండగా వచ్చి వివాదానికి తెరలేపారని తెలిపారు.గత కొన్ని దశాబ్దాల కాలం నుండి ఆ భూమిపై సర్వ హక్కులు తమకు కలిగి ఉన్నాయని అందుకు అవసరమైన అన్నీ ధృవీకరణ పత్రాలు ఉన్నాయన్నారు.గత కొన్నేళ్ల క్రితం ఇదే భూమి విషయంలో కొందరు వ్యక్తులు వివాదానికి తెరలేపితే తాము ఆధారాలతో సహా కోర్టు కు వెళ్తే ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు..అయితే మా భూమిలో మేము కంచె నిర్మాణం చేపడుతుంటే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వివాదానికి దిగి తమపై దాడి చేసి తమ కారు అద్దాలు ధ్వంసం చేశారని ఆయన అన్నారు. ఈ విషయాన్ని మణుగూరు డీఎస్పీ తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు



# కుష్టు వ్యాధి రహిత సమాజంగా మార్చుదాం

తలమడుగు ఏప్రిల్ 10(నిజం చెపుతాం): : తలమడుగు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కుష్ఠ వ్యాధి బృందం సందర్శించడం జరిగింది. కుష్ఠ వ్యాధి నీ సమూలంగా నిర్మించాలనే లక్ష్యం తో ప్రభుత్వం ద్వారా కుష్ఠ వ్యాధి ప్రత్యేక కార్యాచరణ ను చేపట్టడం జరుగుతుంది అని అలాగే కుష్ఠ వ్యాధిగ్రాస్తులు గుర్తింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా కుష్ఠ వ్యాధి నోడలు అధికారి డాక్టర్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి అనేది శరీరంపై స్పర్శ లేని రాగి లేదా గోధుమ రంగులో ఉన్న మచ్చలు వెంట్రుకలు రాలిపోయి చెమట పట్టకుండా ఉన్న మచ్చలు కనిపిస్తే కుష్ఠ వ్యాధి ప్రాథమిక లక్షణాలుగా గుర్తించాలి అని ఈ దశలో వ్యాధి నిర్ధరణ జరిగితే చికిత్స సులభమవుతుంది తెలంగాణను కుష్టు వ్యాధి రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది వ్యాధిని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఇంటింటి సర్వే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కుష్టు రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ ప్రజల్లోకి అవహాగణ చేపట్టడం జరుగుతుంది అని అన్నారు ఇందులో భాగంగానే కుష్టు వ్యాధి గ్రస్థుల గుర్తింపు ఉద్యమం చేపట్టాడం జరిగింది వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి లక్షణాలున్న వారిని గుర్తించి చికిత్స అందిస్తూ కుష్టు వ్యాధిని మొదటి దశలో గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు, వైకల్యం రాకుండా కాపాడవచ్చు అని కుష్టు వ్యాధిని అరికట్టడానికి అందరూ అంకితభావంతో పనిచేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో డిపిఎంవో వామన్ తలమడుగు ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరీష్ హెచ్ ఈ ఓ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు



# విద్యతోనే భావి తరాలకు బంగారు బాట...

**- వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్**

చర్ల,ఏప్రిల్ 10. ( నిజంచెపుతాం ) విద్యతోనే భవిష్యత్ తరాలకు బంగారుబాట పడుతుందని వనవాసీ కల్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు అన్నారు. చర్లకు చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి గాదంశెట్టి నర్సింహారావు తన తండ్రి గాదంశెట్టి బాల నర్సింహం వర్థంతి సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు వితరణ అందచేసారు. గురువారం స్థానిక కొమరం భీం విద్యార్థి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నర్సింహారావు కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజన ఏర్పాట్లు, మిఠాయిలు, పండ్లను వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువులను దాతలు చేస్తున్న సహకారం మరువ లేనిదని అన్నారు. వనవాసీ విద్యార్థి నిలయాలకు ప్రభుత్వం, కార్పొరేట్ శక్తుల నుండి భారీగా విరాళాలు రావని, ఒకవేళ అటువంటి వారు ఇచ్చినా సంస్థ తీసుకోదని వెల్లడించారు. కేవలం స్థానికంగా గల దాతల సహకారంతోనే సంస్థ నిర్వహణకు ఉపయోగిస్తామని స్పష్టం చేసారు. చర్ల మండల ప్రజలు ఎంతో దాణగుణం ఉన్న వారని ప్రశంసించారు. విద్యార్థుల ఉన్నతిలో స్థానిక దాతలు సహకారం అందించడం అభినందనీయమన్నారు. గాదంశెట్టి కుటుంబం సంస్థకు ఎంతగానో సహకరిస్తోందని సంతోషం వ్యక్తం చేసారు. విద్యార్థులు స్వెతం దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదవి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఒక్క తరం చదవి ఉద్యోగంలో స్థిర పడితే భావి తరాలు సైతం ఉన్నతులుగా ఉంటారని పేర్కొన్నారు. అందుకే ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్థులకు వితరణ అందించిన గాదంశెట్టి నర్సింహారావు కుటుంబానికి నిలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.




# అతివలకు అండగా సఖి కేంద్రం...

తలమడుగు ఏప్రిల్ 10(నిజం చెపుతాం): సఖి కేంద్రం ఆధ్వర్యంలో గురువారం తలమడుగు మండల కేంద్రం మరియు పునగూడ గ్రామంలో గలఉపాధి హామీ కూలీలకు సఖి కేంద్రం గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ సంఘమిత్ర తెలిపారు. వారు మాట్లాడుతూ జనాభా లో స్త్రీ సంఖ్య తగ్గుతుంది అని మరి ముఖ్యం గా ఆడ పిల్లల సంఖ్య తగ్గడం శోచనీయం అన్నారు మహిళలకు సమాజం లో రక్షణ కరువు అవుతోందని శారీరక మానసిక లైంగిక హింసలకు గురైతున్నారు మరి అటువంటి పరిస్థితి లలో స్త్రీ లకు సఖి కేంద్రం అన్ని రకాల అండగా నిలబడం జరుగుతుంది అని సఖి కేంద్రం ద్వారా స్త్రీ లకు ఐదు రకాల సేవలు కౌన్సెలింగ్ సేవలు న్యాయ సహాయం వైద్య సేవలు పోలీస్ సహాయం తాత్కాలిక వసతి వంటి సేవలు అందించడం జరుగుతుంది ఏదయినా విపత్కర పరిస్థితి వచ్చినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్లు 181 లేదా 100 ను సంప్రదించవలని అలాగే గృహ హింస చట్టం బాల్యవివాహాల నిరోధక చట్టం పోక్సో చట్టం పని చేసే చోట లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై అక్కడ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సఖి సిబ్బంది పారామెడికల్ సుఖేష్ ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతిరామ్ రమేష్ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది ..



# లక్ష్మణ చందాకు కొత్తగా వచ్చిన ఎస్సై

**ఎ౦ డి మాలిక్ రెహ్మాన్**

( నిర్మల్ డివిజన్ ప్రతినిధి, ఏప్రిల్ 10, (నిజం చెపుతాం)లక్ష్మణ్ చందా మండలంలో తొలి మహిళా ఎస్సైగా పనిచేసిన సుమలత ఇక్కడినుండి బదిలీ పై వెళ్లిన విషయం తెలిసిందే. అయితే ఆ స్థానంలో బైంసా రూరల్ లో పనిచేసిన ఎస్సై ఎండి మాలిక్ రెహమాన్ బదిలీపై లక్ష్మణ చందా మండలం లో బుధవారం రాత్రి 8 గంటలకి బాధ్యతలు చేపట్టినట్లు ఎస్ఐ ఎండి మాలిక్ రెహమాన్ తెలిపారు.




# గిరి విద్య పై ప్రత్యేక ద్రుష్టి...

తలమడుగు ఏప్రిల్ 10(నిజం చెపుతాం): తలమడుగు మండలం గ కప్పర్ దేవి గ్రామం లోని గిరిజన పాఠశాలని సందర్శించి సమావేశం పాల్గొన్న మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి. అంతకు ముందు తమ గ్రామానికి చేరుకున్న గణేష్ రెడ్డి నీ గ్రామస్తులు ఆత్మీయత తో స్వాగతం పలికారు అక్కడి పాఠశాల లో కలియ తిరిగి గ్రామస్తుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో నీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని అలాగే పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ మారమ్మతులు లేక పాఠశాల పరిసరాలు అధ్వానంగా తయారు అవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.సమస్యలను సానుకూలంగా విన్న గణేష్ రెడ్డి వచ్చే పది రోజులలో బోరు వేయించి నీటి సమస్యనీ పరిష్కరిస్తామని అలాగే పాఠశాల కాంపౌండ్ వాల్ మరమ్మతులు పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన విద్యా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని గిరిజన గ్రామాలనీ అభివృద్ధి చేస్తామని తెలియజేశారు తమ గ్రామానికి వచ్చిన మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి నీ గ్రామస్తులు శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్ మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ జంగుబాయి ఉపాధ్యాయులు ప్రపోల్ చందర్ రెడ్డి గ్రామ పటేల్ కోరంగుల శ్రీనివాస్ దినకర్ జయరాం రావుల నారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే గారి నివాసంలో బాపట్ల మండలంలో అర్హులైన 8 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన %జవీ=ఖీ% చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు బాపట్ల టిడిపి పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, తెలుగు యువత అధ్యక్షుడు వెంకటేష్, కేబీపాలెం టిడిపి గ్రామ అధ్యక్షుడు కొండలు, కాటూరి రత్న ం, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# శ్రీ అభయాంజనేయ స్వామి ఎనిమిదో వార్షికోత్సవంలో డేగల రవి



బాపట్ల ( నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం,పిట్టలవానిపాలెం మండల కేంద్రం,కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి 8వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి అర్చనలు మరియు ప్రత్యేక పూజాది కార్యక్రమములు నిర్వహించటమైనది,ఈ కార్యక్రమంలో మహిళలు, బాలలు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలిశెట్టి సురేష్ కు నివాళులు అర్పించిన: శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్..



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 10చిలకలూరిపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పోలిశెట్టి సురేష్ నిన్న మధ్యాహ్నం స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని గాంధీపేట లోని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళు లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ నివాళి కార్యక్రమంలో వారి వెంట గట్టా రమేష్ , కొప్పురావూరి పటేల్ , %ఖయా% కృష్ణుడు , గట్టా జయ కృష్ణ , గట్టా హేమ ,కొలిశెట్టి శ్రీను ,సయ్యద్ అబ్దుల్లా , పంగులూరి వెంగళ రాయుడు ,ఆరాధ్యుల రామకృష్ణ ,పేర్ల శరత్ చంద్ ,కొప్పురావూరి కుమార్ ,రావి కింద సాంబశివరావు , మాజేటి శ్రీను, కిషోర్ ,నిడమానూరి హనుమంతరావు తదితరులున్నారు.

# తోట రాజ రమేష్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఏప్రియల్: 10చిలకలూరిపేట:సింగపూర్ పాఠశాల అగ్ని ప్రమాదంలో గాయపడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనో విచ్ త్వరగా కోలుకోవాలని జనసేన పార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజ రమేష్ ఆధ్వర్యంలో గురువారం సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. తొలుత పట్టణంలోని చౌత్ర సెంటర్ నందు ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఆకు పూజా కార్యక్రమం నిర్వహించి 108 కొబ్బరికాయలను జనసేన నాయకులు కొట్టడం జరిగింది. అనంతరం పట్టణంలోని మదర్ తెరిసా కాలనీలోని జె సి ఎఫ్ చర్చి నందు క్రైస్తవ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని విశ్వనాథ్ సెంటర్ నందు ఉన్న మసీదు నందు దువ్వ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురి అయ్యాడని తెలియడంతో ఒక్కసారిగా అందరం దిగ్భ్రంతి కి గురి అయ్యామని అన్నారు. మంచికి మారుపేరు అయిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి తనయుడు కి ప్రమాదం జరగటం ఆందోళన చెందామని తను ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడాలని ముక్కోటి దేవతలను జనసేన పార్టీ శ్రేణులు అందరూ వేడుకోవటం జరిగిందన్నారు. మార్క్ శంకర్ కోలుకోవాలని చిలకలూరిపేట జనసేన పార్టీ నాయకులు సర్వమత ప్రార్ధనలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, మునీర్ హసన్, షేక్ సుభాని, పటాన్ ఖాదర్ బాషా, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు బొబ్బిళ్ళ ప్రసాద్, లీలా కిషోర్, కూరపాటి శివశంకర్, పాపన హనుమంతరావు, రామారావు, అచ్చుకొల శేషు, గాజుల అనిల్, ముద్దాయోబు, గాలి రాజా, సాంబ మరియు జనసేన వీర మహిళలు అమరేశ్వరి, హసీనా, లక్ష్మీ ప్రసన్న, సరళ, శ్రావణి, పరమేశ్వరి మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళ లు పాల్గొన్నారు.




# బడుగుల జీవితాల్లో వెలుగు నింపిన సూర్యుడు మహాత్మ జ్యోతి రావు పూలే

## - నేడు జ్యోతిరావు పూలే 198 జయంతి.

తలమడుగు ఏప్రిల్ 10(నిజం చెపుతాం ): స్వతంత్ర భారతాన గాంధీజీ మహాత్మా అయితే స్వతంత్ర భారతానికి వందేళ్లు ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబా పూలే.మనిషిని మహోన్నుతుడిగా తీర్చి దిద్దేది విద్య ఒక్కటే అని అందరికీ విద్యనందేలా కృషి చేసిన మహా నీయుడు తత్వవేత్త సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిభా పూలే. 19 శతాబ్దపు గొప్ప సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే. ఆ రోజుల్లో అట్టడుగు కులాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చదువులేదు. మహిళలు సైతం చదువుకు నోచుకోక సామాజిక బంధనంలో చిక్కుకుని ఉన్నారు. అలాంటి యుగంలో జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో 1827 ఏప్రిల్ 11న వెనుకబడిన మాలి కులంలో జన్మించారు. 1841లో పుణెలోని మిషన్ పాఠశాలలో విద్యనభ్యసించారు.1848లో పూలే తన స్నేహితుని వివాహ సందర్భంలో సనాతన బ్రాహ్మణులచే పరాభవించబడ్డారు. ఈ సంఘటన ఆయన జీవితాన్ని మార్చింది. అప్పటి నుంచిఅట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని సంకల్పించారు. చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు పూలే. భార్య సావిత్రి సహకారంతో బాలికలు స్త్రీల విద్యావ్యాప్తికి కృషి చేశారు.మొదట 1848లో బాలికల పాఠశాలలు ఏర్పాటుచేశారు. తన భార్యకు విద్య నేర్పించి ఉపాధ్యాయురాలుగా మలిచారు. ఆమె అనాడు మహిళలకు విద్యనేర్పించి దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా నిలిచారు.నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో దాగివున్న మర్మాన్నిశోధించడానికి 1873లో 'సత్యశోధక సమాజాన్ని' స్థాపించారు. ఈ సంస్థ ద్వారా అట్టడుగు కులాల సామాజిక, సాంస్కృతిక చరిత్రను వివరించారు. తద్వారా వారిలోని మానసిక బానిసత్వాన్ని తొలగించి,సామాజిక చైతన్యానికి శ్రీకారంచుట్టారు. భారతదేశంలో ఇది తొలి సంస్కరణోద్యమం అని చెప్పవచ్చు. నతీనవాగమునానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపారు. వితంతు పునర్వివాహాలకోసం కృషి చేశారు. ఒక అనాథ బాలుడిని పెంచుకున్నారు. పురోహితులు లేని పెళ్లిళ్లు జరిపి నూతనఒరవడికి శ్రీకారం చుట్టారు. 1880లో అప్పటి బ్రిటిష్ గవర్నరు జనరల్ లార్డ్ లిట్టన్ పూనా వచ్చినప్పుడు పేద ప్రజల పన్నుల డబ్బుని వారి విద్యాబోధనకి ఖర్చుచేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ప్రతి కులానికీ జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించింది ఆయనే. అంటే సాంఘిక అసమానతలకీ,అవకాశాల లేమికి రిజర్వేషన్లు పరిష్కారమని ఆనాడే గ్రహించిన గొప్ప మేధావి జ్యోతిరావు పూలే. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా



రూపొందించిన తొలి దార్శనికుడు ఆయన. పూలే ఆలోచనలకు 'గులాంగిరి' అద్దం పడుతుంది. కాలం చెల్లినకట్టుబాట్లు మూఢాచారాలను దూషించారు. 1888మే 11న 'మహాత్మా' బిరుదును ప్రజలచేత పొందారు. ఆయన 1890 నవంబర్ 28న తుది శ్వాస విడిచారు. ఈ దేశంలో మొట్టమొదట అట్టడుగు అణగారిన వర్గాల విముక్తికి జీవితకాలం పోరాటం చేసిన వ్యక్తి పూలే. మానవ హక్కులు కల్పించిన మహాత్ముడు. సామాజిక సమానత్వం కోసం యుద్ధం చేసిన వైతాళికుడు సమాజాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసిన తొలి సామాజికతత్వవేత్త కానీ చరిత్రలో ఆయనకు సరైన స్థానం దక్కలేదు. సామాజిక న్యాయం కోసం పోరాటంచేసిన ప్రపంచ మేధావి డా॥బి.ఆర్. అంబేద్కర్ తనగురువుగా పూలేను ప్రకటించుకున్నారు. ఆయనఆశయాలను రాజ్యాంగంలో ప్రతిబింబించేలాచేశారు. మరి నేడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ఎందరు నడుస్తున్నారనేది ప్రశ్నార్ధకంగా మారింది.పూలే నిచ్చెన మెట్లకుల వ్యవస్థను కూల్చే ప్రయత్నం చేశారు.తరతరాలకు ఆదర్శ ప్రాయుడైన పూలే దేశం గర్వించదగిన గొప్ప మహనీయులలో అగ్రగామి.అయన స్ఫూర్తితో విద్యావంతులు మేధావులు ఉద్యోగులు కవులు కళాకారులు బహుజన సమాజాన్ని చైతన్యం చేస్తూ రాజ్యాధికార సాధన కృషిలో భాగస్వాములు కావలసిన అవసరం ఉంది.

# తాగునీటి కుళాయిలకు అక్రమ మోటార్లు నిర్మూలన

కాకినాడ, ఏప్రిల్ 10 (నిజం ప్రతినిధి): తాగునీటి కుళాయిలకు అక్రమంగా మోటార్లు బిగించి కృతిమ నీటి కొరత సృష్టిస్తున్న గృహాల పైపులైన్లను కట్ చేసి ఆవాసాల్లో శివారు ప్రాంతాల ప్రజలకు నీటి ఎద్దడి నివారించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మండల అభివృద్ధి ఆధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ యండిఓలు, డ్వామా ఎపిఓ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి జాతీయ ఉపాధి హామీ పనుల లక్ష్యసాధన, వేసవి కార్యాచరణ ప్రణాళిక, 0-6 సంవత్సరాల చిన్నారుల ఆధార్ నమోదుకు క్యాంపుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో ప్రజలకు ఎటువంటి త్రాగునీటి ఎద్దడి ఎదురుకాకుండా జిల్లాలోని ప్రతి ఆవాసంలో కనీసం ఒక త్రాగునీటి సోర్స్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఎండిఓలను ఆదేశించారు. కొన్ని గ్రామాల్లో గృహ టాప్ కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడుకోవడం వల్ల హై లెవల్ ప్రాంతాలు, పైపులైన్ల చివరి ప్రాంతాల ప్రజలకు నీటి సమస్య ఎదురౌతున్న అంశం తన దృష్టికి వచ్చిందన్నారు. ఆవిధంగా మోటార్లు బిగించిన నీటిని అక్రమంగా తోడుతూ నీటి కొరతకు కారణమౌతున్న గృహలకు పైపులైన్లను తక్షణం కట్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. ఏ ఆవాసంలో ప్రజలకు త్రాగునీటికి ఎద్దడి ఉత్పన్నం కాకూడదని, ఇందుకు ఏ పనులు అవసరమైన తక్షణం చేపట్టాలని సూచించారు. అక్విడక్ట్ నిర్మాణ పనుల కారణంగా పంపా రిజర్వాయర్ కు ఏలేరు నీటి విడుదల లేదని, ఈ నేపధ్యంలో అన్నవరం దేవస్థానం, అన్నవరం గ్రామానికి ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లను సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు.లక్ష్యసాధనలో ఉత్తమ ఫలితాలు సాధించిన అధికారులకు ప్రసంశలు:జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో 2024-25 సంవత్సరానికి వివిధ సూచికల క్రింద లక్ష్యసాధనలో ఉత్తమ కృషిచేసిన మండలాల



యండిఓలను, ఎపిఓలను జిల్లా కలెక్టర్ గురువారం నిర్వహించిన సమావేశంలో అభినందిచారు. అన్ని సూచికల సాధనలో మొదటి స్థానంలో పిఠాపురం, రెండవ స్థానంలో గండేపల్లి, మూడవ స్థానంలో కాకినాడ రూరల్, నాల్గవ స్థానంలో ఏలేశ్వరం మండలం నిలువగా ఆ మండలాల యంపిడిఓలు, ఎపిఓలను కలెక్టర్ మెమెంటోలతో సత్కరించారు. జిల్లాలో 2024-25 సంవత్సరానికి ఉపాది హామీ పనులద్వారా 78 లక్షల పనిదినాలు కల్పించే లక్ష్యం నిర్ధేశించుకోగా, 75 లక్షలు పనిదినాలు కల్పించి 96 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, గత ఏడాది కంటే 6 లక్షల పనిదినాలు అదనంగా కల్పిండం ముదావహమన్నారు. ఇదే స్ఫూర్తితే ఈ సంవత్సరం మరింత మెరుగైన లక్ష్యాలను అందుకోవాలని కోరారు. పనిదినాల కల్పనలో ఏలేశ్వరం, గండేపల్లి, కిర్లంపూడి, జగ్గంపేట, యు.కొత్తపల్లి ముందు నిలిచాయని ప్రశంసిస్తూ, తుని, కరప, కోటనందురు, పెదపూడి మండలాలు లక్ష్యసాదనకు మరింత కృషి చేయాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం సమన్వయంతో 76.52 కోట్ల నిధులతో 146.57 కిమీల సిసి, బిటి రోడ్లు అభివృద్ధి చేయగా, పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీలకు



20.90 కోట్ల నిధులతో 1045 షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. అలాగే 769 ఎకరాల్లో పండ్లతోటల పెంపకం, 27 సంస్థలలో మొక్కలు నాటడం, 76 ఫారం పాండ్స్ నిర్మాణం పనులు నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న మూడు నెలల్లో ఉపాధి పనులు మరింత ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను కోరారు. వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకు 461 నీటి తొట్టెల నిర్మాణ లక్ష్యం చేపట్టగా ఇప్పటి వరకూ 246 పనులు మంజూరు చేసి 78 పనులు పూర్తి చేసారన్నారు. మిగిలిన నిర్మాణాలను కూడా త్వరితగతిన నిర్వహించి పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో చేపట్టిన 0-6 చిన్నారుల ఆధార్ నమోదు కొరకు పోస్టాఫీస్, సిఎస్సి, సచివాలయాలతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక క్యాంపుల నిర్వహణకు షెడ్యూల్ తెలియజేస్తామని, ఈ ప్రక్రియపై అన్ని ఆవాసాల్లో టాంటాం ద్వారా ప్రజలందరికి తెలియజేయాలని యండిఓలను ఆదేశించారు. యండిఓలు, సిడిపిఓలు సమన్వయంతో చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈసమావేశంలో డ్వామా పిడి పి. వెంకటలక్ష్మి, ఎండిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు

# ప్రత్యేక ఉపకారణాల పంపిణీ...

కాకినాడ, ఏప్రిల్ 10 (నిజం ప్రతినిధి)ప్రత్యేక అవసరాలగల పిల్లలు తమ దైయానందిన జీవితంలో ఎవరి మీద ఆధారపడకుండా తమ పనులు చేసుకునేందుకు ఉపకరణాలు ఎంతగానో సహాయపడతాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు గురువారం కాకినాడ సాలిపేట మున్సిపల్ బాలికల పాఠశాలలో జిల్లా పాఠశాల విద్యాశాఖ- సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు ఉపకారణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ జీ.నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, సమగ్రశిక్ష పీఓ పీ.వేణుగోపాల్, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల శాఖ ఇన్చార్జి ఏడీ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు తదితరులతో కలిసి హాజరై, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అలెన్కో సంస్థ ద్వారా సమకూర్చిన వీల్ చైర్స్, ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు, టీఎల్ఎం కిట్లు ఇతర ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మేనరిక వివాహాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. జన్యుపరమైన, ప్రమాదాల కారణాలు మాత్రమే కాకుండా ఎక్కువ శాతం మేనరికం, దగ్గర దగ్గర బంధువులతో పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారానే వివిధ రకాల లోపం కలిగిన



చిన్నారులు జన్మిస్తున్నారని ఆయన తెలిపారు. కాన్పూర్ లో ఉన్న అలెన్ కో సంస్థ, సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలగల పిల్లలకు, దివ్యాంగులకు అవసరమైన పరికరాలను ఉచితంగా అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు అనేక సందర్భాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, సుమారుగా రూ.3 కోట్లు విలువైన పరికరాలను ఈ సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరికరాల ద్వారా ప్రత్యేక అవసరాలుగల చిన్నారులు తమ దైనందిన జీవితంలో ఎవరి మీద ఆధారపడకుండా తమ పనులు




చేసుకునేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో సహాయపడతాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ జి. నాగమణి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 272 మంది ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు 34 రకాల ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రత్యేక అవసరాలగల విద్యార్థులను జిల్లాలో భవిత కేంద్రాల ద్వారా ఐఈఆర్టీలు, తల్లిదండ్రులు సమక్షంలో అవసరమైన విద్యాబోధనలు, ఫిజియోథెరపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు కార్యక్రమంలో అలెన్ కో ప్రతినిధిరాజబాబు, ఐఈ కో ఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు, విద్యా శాఖ అధికారులు బి.శివప్రసాద్, జి.పైడిరాజు, జీసీడీఓ పి.ఉమామహేశ్వరి, ఏఎస్వో కె.జోగి రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేట నూతన ఎస్ఐగా శివ ప్రసాద్ భాద్యతలు స్వీకారణ

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం నూతన ఎస్ఐ గా ఎస్. శివ ప్రసాద్ గురువారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మండలం లో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూస్తానని, స్థానిక మండల ప్రజలతో మమేకం అవుతూ మైత్రి భావంతో నడచుకొంటానని పేర్కొన్నారు. మండలంలో ఎక్కడ అశాంగీక కార్యక్రమాలు జరిగిన 9440904854 నెంబర్ కు ఫోన్ చేసి తెలియ పరచాలని ఈ సందర్బంగా ఆయన స్థానిక మండల ప్రజలను కోరారు



## పంచాయతీ కార్యదర్సులతో డిప్యూటీ ఎంపిడిఓ సమావేశం



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండల కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీవో శ్రీ ఎం ఎస్ ఎన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుత వేసవిలో త్రాగినీటి ఎద్దడి లేకుండా పంచాయతీ కార్యదర్శులు అందరూ చర్యలు గైకొనాలని, మరియు చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలని, మధ్యాహ్నం ఎండలలో ప్రజలు తిరగకుండా టామ్ టామ్ వేయించాలని, వడదెబ్బ ఎవరికి తగలకుండా తగు చర్యలు ప్రజలు తీసుకునేలా వారికి అవగాహన కలిగించాలని, అలాగే నీటి ఎద్దడి ఎక్కడ ఏ గ్రామంలోనూ లేకుండా గ్రామపంచాయతీలు చర్యలు గైకొనాలని, సంపర, అచ్చుతాపూరత్రయం, వెంద్ర గ్రామాలలో ముందస్తు చర్యలను గ్రామపంచాయతీ కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీ గంగాధరంతో కలిపి తగు ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. అలాగే రాజ్యాంగబద్ధమైన గ్రామసభలు ఈనెల 15వ తేదీ నుండి షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలోనూ ఉదయము, సాయంకాలం జరుపబడునని, సదరు గ్రామసభల్లో ప్రజలందరూ ఎక్కువగా పాల్గొని గ్రామాల యొక్క ముఖ్యమైనటువంటి అవసరాలు గ్రామసభలో ప్రస్తావించాలని, ప్రజలందరినీ ఎక్కువ సమూహాలుగా గ్రామ సభకు హాజరయ్యే విధంగా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి మామిడాడ కార్యదర్శి నాగేంద్ర, పెద్దడ గ్రామ కార్యదర్శి మన్యం శ్రీనివాసరావు,కరకుదురు గ్రామపంచాయతీ కార్యదర్శి భోగరాజు ప్రసన్నాంజనేయ, రామేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, దోమాడ, పైన, పుట్టకొండ, చింతపల్లి,ఏపీ త్రయం, సహపురం, కాండ్రేగుల, కార్యదర్సులు పాల్గొన్నారు.

## ప్రతి పక్షాలకు అన్నీ తప్పుగానే కనపడుతున్నాయి

### ౨ బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా



మచిలీపట్నం,ఏప్రిల్10,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సంస్కరణలు తీసుకు వస్తున్నా కూడా ప్రతిపక్ష పార్టీలకు అవి తప్పుగానె కనిపిస్తున్నాయని బారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ నాయుడు విమర్శించారు.ముస్లిం సమాజానికి మేలు చేకూర్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ మంచి సంకల్పంతో తీసుకు వచ్చిన బిల్లు వక్ఫ్ సవరణలు అని చెప్పారు.భారత దేశంలో వక్ఫ్ పరిధిలో లక్షల ఎకరాల భూములు ఉన్నాయని,వాటిని పరిరక్షించేందుకు సవరణలు తీసుకు వచ్చారని అన్నారు.ఐతే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఎటువంటి బిల్లులను ప్రవేశ పెట్టినా కూడా వాటిని గుడ్డిగా వ్యతిరేకించటమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.ముస్లిం సమాజంలో ఉన్నత వర్గాల వారికి మేలు జరుగుతున్నది తప్పితే,నిరుపేద ముస్లిం కుటుంబాలకు సరైన న్యాయం జరగటం లేదన్న ఉద్ధేశ్యంతో ఈ వక్ఫ్ సవరణ చట్టం తీసుకు వచ్చారని తెలిపారు.దేశంలో 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముస్లిం లకు చేసిన న్యాయం ఏమిటని ప్రశ్నించారు.వారిని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు కోసం వాడుకొని,బీజేపీని ఒక బూచిగా చూపించి భయపెట్టారని దుయ్యబట్టారు.అసలు కాంగ్రెస్ పార్టీ కారణంగానే ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు.దేశంలో మంచి సంస్కరణలు తేవటానికి ఏనాడూ కాంగ్రెస్ పార్టీ ఇష్టపడని ధ్వజమెత్తారు.ఇక దేశంలో ప్రజాభిమానాన్ని పూర్తిగా కోల్పోయిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు వక్ఫ్ భూములు పై రాద్ధాంతం చేయటం సిగ్గుచేటని అన్నారు.వీరుకూడా ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని,ఐనా ఏ సమాజం కూడా వీరిని ఆధరించటం లేదని గుర్తుచేశారు.దేశ హితం కంటే కూడా మా హితమే మాకు రక్ష అనుకునే కొన్ని ప్రాంతీయ పార్టీల గురించి మాట్లాడక పోవటమే మేలని ఎద్దేవా చేశారు.ప్రజలు ఆదరించటం మానేసిన కమ్యూనిస్టు పార్టీలు,కుటుంబ పాలనకే పరిమిత మైన కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ భూములు పై లేని పోనీ విమర్శలు చేస్తూ ముస్లిం సమాజంలో అలజడులు లేపుతున్నాయని మండి పడ్డారు.ఇప్పటికైనా ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు.

## రాజపూడి ప్రైమరీ హెల్త్ సెంటర్ డిడిఓ గా డాక్టర్ నాత్రం పూజ

### - జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన రాజపూడి ప్రైమరీ హెల్త్ సెంటర్ డిడిఓ డాక్టర్ నాత్రంపూజ



కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో( రామరాజు )ఏప్రిల్ 10:-జగ్గంపేట మండలం రాజపూడి ప్రైమరీ హెల్త్ సెంటర్ డిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నాత్రం పూజ జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పూజ మాట్లాడుతూ పూర్వం రాజపూడి పీహెచ్సీకి డిడిఓ గా పనిచేస్తున్న శ్రీరామ్ కాకినాడ బదిలీపై వెళ్లడంతో డిడిఓగా బాధ్యత లు స్వీకరించానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వంగా కలిసేందుకు ఈరోజు వచ్చానని తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందించాలని డాక్టర్ పూజను కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ లక్ష్మీకాంతం, ఎం పి హెచ్ ఓ ఉమామహేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కు సమన్వయం తో కృషి చేద్దాం :ఎమ్మెల్సీ రాజశేఖరం

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 10 :-కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,సమన్వయం తో కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కు కృషి చేద్దామని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం పిలుపు నిచ్చారు.ఉద్యోగుల సంక్షేమానికి, న్యాయపరమైన హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో ఎమ్మెల్సీ రాజశేఖరం కు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు.హెచ్ ఎం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రవి , కోశాది కారి సి వి వి సత్య నారాయణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్మారావు,పి పుల్లయ్య ,అసోసియేషన్ నాయకులు తోటకూర సాయి రామకృష్ణ, వై శ్రీనివాస్,సాయి మోహన్,రాధాకృష్ణ,శేఖర్ తదితర నాయకుల ఆధ్వర్యం లో గజ మాల తో ఘనంగా సత్కరించారు.జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొనగా,జిల్లా నలుమూలల నుండి ప్రధానోపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ....







కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 10 :-ప్రత్యేక అవసరాలగల పిల్లలు తమ దైయానందిన జీవితంలో ఎవరి మీద ఆధారపడకుండా తమ పనులు చేసుకునేందుకు ఉపకరణాలు ఎంతగానో సహాయపడతాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. గురువారం కాకినాడ సాలిపేట మున్సిపల్ బాలికల పాఠశాలలో జిల్లా పాఠశాల విద్యాశాఖ- సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు ఉపకారణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ జీ.నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, సమగ్రశిక్ష పీఓ పీ.వేణుగోపాల్, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల శాఖ ఇన్చార్జి ఏడీ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు తదితరులతో కలిసి హాజరై, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అలెన్కో సంస్థ ద్వారా సమకూర్చిన వీల్ చైర్స్, ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు, టీఎల్ఎం కిట్లు ఇతర ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మేనరిక వివాహాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. జన్యుపరమైన, ప్రమాదాల కారణాలు మాత్రమే కాకుండా ఎక్కువ శాతం మేనరికం, దగ్గర దగ్గర బంధువులతో పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారానే వివిధ రకాల లోపం కలిగిన చిన్నారులు జన్మిస్తున్నారని ఆయన తెలిపారు. కాన్పూర్ లో ఉన్న అలెన్ కో సంస్థ, సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలగల పిల్లలకు, దివ్యాంగులకు అవసరమైన పరికరాలను ఉచితంగా అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు అనేక సందర్భాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, సుమారుగా రూ.3 కోట్లు విలువైన పరికరాలను ఈ సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరికరాల ద్వారా ప్రత్యేక అవసరాలుగల చిన్నారులు తమ దైనందిన జీవితంలో ఎవరి మీద ఆధారపడకుండా తమ పనులు చేసుకునేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో సహాయపడతాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ జి. నాగమణి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 272 మంది ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు 34 రకాల ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రత్యేక అవసరాలగల విద్యార్థులను జిల్లాలో భవిత కేంద్రాల ద్వారా ఐఈఆర్టీలు, తల్లిదండ్రులు సమక్షంలో అవసరమైన విద్యాబోధనలు, ఫిజియోథెరపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో అలెన్ కో ప్రతినిధిరాజబాబు, ఐఈ కో ఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు, విద్యా శాఖ అధికారులు బి.శివప్రసాద్, జి.పైడిరాజు, జీసీడీఓ పి.ఉమామహేశ్వరి, ఏఎస్వో కె.జోగి రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనికి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### - జెడ్ రాగం పేటకు చెందిన బొడ్డు వెంకట శ్రీనివాస్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కు 7 లక్షల 83 వేల 346 రూపాయలు చెక్కును అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 10:-స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ. గండేపల్లి మండలం జడ్రాగంపేటకు చెందిన బొడ్డు వెంకట శ్రీనివాస్ కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కు 7,83,346 రూపాయలు చెక్కును కిర్లంపూడి మండలం తామరాడకు చెందిన పంచాది కొండలరావుకు లక్ష రూపాయలు చెక్కును జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి మద బోయిన వరలక్ష్మికి108601, గిడి యాల రాజారావుకు 48000 చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా ముఖ్యమంత్రికి సిఫార్సులు పంపించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది అని గురువారం ఆ చెక్కులను అందజేశామన్నారు. ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కందుల చిట్టిబాబు, అనుకూల శ్రీకాంత్, కందుల కొండయ్య చౌదరి (బాబ్జి) ఉండవల్లి వరప్రసాద్, సుంకర సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ అవగాహన దినోత్సవం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్10:-లక్ష్మీ నారాయణ నగర్, కాకినాడ .స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ శాఖసంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ అవగాహన దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ యువతలో హెచ్ఐవి నివారణ, పరీక్ష మరియు చికిత్సలో కొనసాగుతున్న ప్రయత్నాల గురించి అవగాహన పెంచడానికి ఈ రోజు ఉపయోగపడుతుందని అన్నారు. యువత హెచ్ఐవి మరియు ఇతర లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లను నివారించడానికి అవగాహన కలిగి ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా హెచ్ఐవి ప్రాబల్యాన్ని ఆపడానికి దేశం ఇప్పటికే పురోగతిని సాధించిందని, హెచ్ఐవి మరియు ఎయిడ్స్ రహిత భారత్ మన లక్ష్యమని అన్నారుఅకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మన దేశంలో ఇప్పటికీ 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సు గల 2.5 మిలియన్ల మంది హెచ్ఐవి/ఎయిడ్స్ తో జీవిస్తున్నారని " ఎయిడ్స్ రహిత భారతదేశం" కోసం అవగాహన పెంచడం ద్వారా హెచ్ఐవి సంక్రమణను పూర్తిగా నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ డి ఏ సభ్యులు డాక్టర్ ఏరోష, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## 33/11 కె.వి నూతన సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

కాకినాడ జిల్లా గండేపల్లి నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 10: గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో మూడు కోట్ల 29 లక్షలతో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం నూతన సబ్ స్టేషన్ కు గురువారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావు తన తండ్రి పోతుల వీర్రాజు జ్ఞాపకార్థం ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని 40 సెంట్లు ప్రభుత్వానికి అందించారు.

